

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

మహబూబ్ నగర్ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జేఏసీ కన్వీనర్ నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికుల కు మద్దతుగా రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగాసీఐటీయూ జిల్లా కార్యదర్శి జేఏసీ చైర్మన్ నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె నెలరోజులు పూర్తయిందన్నారు. అయిన ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు. సమ్మె తీవ్రతరం కోసం రాష్ట్ర జేఏసీ ప్రకటించిన కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 8, 9 ,10 తేదీల్లో పెద్ద ఎత్తున మహా ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఇందులో గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షుడు బాలనాగయ్య, సంఘం నాయకులు నాగరాజు, వీరన్న, వెంకటయ్య రామచంద్రయ్య హుస్సేన్, అయ్య తదితరులు పాల్గొని సమ్మె జయప్రదం చేయాలని కోరారు.

నవతెలంగాణ

మహబూబ్‌నగర్ 1

శనివారం 5 ఆగస్టు 2023



ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి

నవతెలంగాణ హన్వాడ




ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని వైద్యులు డాక్టర్ ప్రగతి డాక్టర్ చతుర్వేది అన్నారు.మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్యులు డాక్టర్ ప్రగతి డాక్టర్ చతుర్వేది, సిబ్బంది మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైడే సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శ్రీనివాసులు, శేఖర్, కృష్ణారెడ్డి ఏఎన్ఎంలు, నాగమణి, స్వప్న పాల్గొన్నారు.

తీరని రుణం

ఎట్టకేలకు నాలుగున్నర సంవత్సరాల నిరీక్షణకు తెరపడింది. బ్యాంకుల్లో తీసుకున్న అప్పులను చెల్లించాలని బ్యాంకు మేనేజర్లు రైతులకు ఖాతాలను సైతం హోల్డ్‌లో పెట్టారు. కొంతమంది రైతులు అయితే బ్యాంకు మొహం చూడకుండా ప్రయివేటు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీతో రైతులు ఊపిరి పీల్చుకున్నట్లు అయ్యింది. బ్యాంకులో తీసుకున్న లక్ష రూపాయల రుణం మొత్తానికి నాలుగున్నర ఏండ్లలో మిత్తి 50 వేలకు పైగా అయ్యింది. అసలు మాఫీ చేశారు కానీ వడ్డీ సంగతి ఏంటని రైతులు, రైతు సంఘాల నాయకులు తెలిపారు.

- ఎనిమిదిన్నర ఏండ్ల నిరీక్షణకు తెర
- అధికార ప్రతిపక్షాల కోలాహలం
- రుణమాఫీ సరే మిత్తి సంగతేంటి ?
- రైతు సంఘాల నాయకులు

నవ తెలంగాణ
మహబూబ్ నాగర్ ప్రాంతీయ ప్రతినిధి



2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ మొదట లక్ష రూపాయల రుణమాఫీని ప్రకటించింది. నాలుగు దఫాలుగా ఒక్కోసారి రూ .25000 మాఫీ చేస్తూ వచ్చింది. నాలుగు దఫాలుగా మాఫీ చేయడం వల్ల అసలు కంటే మిత్తి అధికమైందనే విమర్శలు అప్పట్లో వచ్చాయి. 2018లో రెండోసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ మరో సారి రుణమాఫీ చేస్తామని ప్రకటించింది.అధికారం చెప్పగానే మొదటి బడ్జెట్లో కేటాయించిన నిధులతో కేవలం 25 వేలు మాత్రమే మాఫీ చేశారు.ఆ తర్వాత కరోనా వైరస్ విజంభించి ఆర్థిక పరిస్థితి అతలాకుతలమైయింది. దీంతో రెండోసారి అమలు చేసే రూ.50 వేలను మాఫీ చేయకుండా నిలిపేసింది. ఆ తర్వాత జరిగిన హుజురాబాద్ ఎన్నికల సమయంలో రాష్ట్ర బడ్జెట్ మొత్తం హుజరాబాద్‌కు మళ్ళించారనే విమర్శలొచ్చాయి. అప్పటినుంచి రుణమాఫీ పై ఎటువంటి ప్రకటన చేయకుండా ప్రభుత్వం నాన్చుతూ వచ్చింది.మరో రెండు నెలల్లో రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండడంతో ఆగ మేఘాల మీద ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం నుంచి రుణమాఫీని చేస్తామని ప్రకటించారు. వ్యవసాయ శాఖ అందించిన లెక్కల ప్రకారం 100 శాతం రుణమాఫీ చెల్లిస్తే మహబూబ్‌నగర్లో 1,23,102 మంది రైతులకు అంతే మొత్తంలో రుణమాఫీ జరుగు తుంది. నాగర్ కర్నూల్ లో 1,56 662 మంది రైతులు జోగు లాంబ గద్వాలజిల్లాలో 54 వేల మంది, నారాయణ పేటలో 99,359 మంది, వనపర్తిలో 95 వేల మంది రుణమాఫీ వల్ల లబ్ధి పొందనున్నారు.



మిత్తి సంగతేంటి ?

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 2018 డిసెంబర్ కంటే ముందు రైతులు తీసుకున్న మొత్తం రుణం 2000 కోట్లకు పైగా ఉంటుంది. నాలుగున్నర సంవత్సరాలుగా దీనికి మరో వెయ్యి కోట్లు కలుస్తుంది. ఫస్ట్ ప్రభుత్వం దశలవారీగా మాఫీ చేసిన ఇంత మిత్తి అయ్యేది కాదు. నాలుగున్నర సంవత్సరాలుగా నాన్చి ఇప్పుడు మాఫీ కావడంతో 50 శాతం మిత్తి పెరిగిపోయింది. లక్ష రూపాయలున్న రైతుకు ఇప్పుడు బ్యాంకులో లక్షన్నరపైగా అప్పు అయింది. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేయడం సంతోషమే. కానీ పెరిగిన మిత్తి సంగతి ఏంటని ప్రజా సంఘాలు నాయకులు తెలిపారు. వీరికి 2000 కోట్ల రూపాయలు అవసరముంటుంది. ఇప్పటికైనా కాలయాపన లేకుండా చిత్తశుద్ధితో రుణమాఫీని 100 శాతం అమలు చేయాలని రైతులు రైతు సంఘాల కోరారు.

గొప్పలు చెప్పు కుంటున్న రాజకీయ పార్టీలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ తమ ఆందోళన వల్లే చేసిందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. బీఆర్ఎస్ మాత్రం ఇచ్చిన హామీని అమలు కోసమే రుణమాఫీ ప్రకటిందని గొప్పలు చెప్పుకుంటున్నారు. బీజేపీ సైతం రుణమాఫీ తమ వల్లే వచ్చిందంటున్నారు. రుణమాఫీ కోసం సీపీఐ(ఎం) ప్రజాసంఘాలు అనేక ఆందోళనలు చేసిన విషయం తెలుసు. ఎన్నికల హడావుడిలో ప్రజలకు దూరం అవుతామనే కారణంతోనే ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేశాడని ప్రజా సంఘాలు అంటున్నారు.

వడ్డీతో సహా రుణమాఫీ చేయాలి

2018లో చేసిన రుణమాఫీ ఒకేసారి అమలు చేయకపోవడంతో 50 శాతం అధిక అప్పు పోయింది. దీంతో రైతులకు భారం అయింది. రుణమాఫీ విషయంలో సాకులు వెతకడం కంటే చిత్తశుద్ధితో ఒకేసారి రుణమాఫీ చేసి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఆలస్యంగా తీసుకున్న నిర్ణయం స్వాగతిస్తూనే ఇప్పటివరకు అయిన మిత్తి సైతం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాం. ఖమ్మం తప్పకుండా ఇచ్చిన హామీలు అమలు చేస్తే ప్రజలు లబ్ధి పొందుతారు. ఇప్పటికైనా ఇతర సాకులు చెప్పకుండా రుణమాఫీని అమలు చేయాలి.

ఎండి జబ్బార్,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వనపర్తి

ఊపిరితిత్తుల నుంచి ఇనుప మేకుల తొలగింపు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చిన నాలుగు సంవత్సరాల బాలిక ఊపిరితిత్తులలో ఉన్న ఇనుప మేకులు ఎస్వీఎస్ వైద్యులు తొలగించారు. శుక్రవారం జరిగిన ఈ సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కొడంగల్ నియోజకవర్గంలోని నాజుఖాన్పల్లికి చెందిన శ్రీను కుమార్తె శ్రీవేణి ఒక నిరుపేద బాలిక గత కొంతకాలంగా గత రెండు వారాలుగా ఆ బాలిక తీవ్రమైన దగ్గు పిల్లికూతలతో బాధపడుతున్నారని వారి తల్లిదండ్రులు చెప్పారని వైద్యులు వెల్లడించారు. పలు ఆస్పత్రులు తిప్పిన ఎలాంటి ఫలితం రాకపోవడంతో చివరికి ఎస్వీఎస్ ఆసుపత్రికి వచ్చారని వారు తెలిపారు. చిన్నపిల్లల విభాగానికి చెందిన డాక్టర్ సోరన్, డాక్టర్ వెంకటరమణారెడ్డి, డాక్టర్ శైలజ ఆ పాప ఎక్స్రే తియ్యగా ఊపిరితిత్తులు ఇనుప ముక్క ఉన్నట్లు గుర్తించామన్నారు. వెంటనే ఊపిరితిత్తుల అనుభవజ్ఞులైన వైద్యులు వారి కుటుంబ సభ్యులకు పూర్తి వివరాలను వెల్లడించి ఎంతో చాక్యచక్యంగా ఆపరేషన్ నిర్వహించారు. మేకులు తొలగించి ఊపిరితిత్తులకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. ఆ పాప కోరుకుంటున్నాను వెల్లడించారు. ఈ శాస్త్ర చికిత్సలో పాల్గొన్న వైద్య బృందాన్ని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ రామ్ రెడ్డి అభినందించారు.

ఆశాలపై పని భారాన్ని తగ్గించాలి: సీఐటీయూ



మహబూబ్‌నగర్ : ఆశ వర్కర్ల పై పనిభారం తగ్గించి కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లా నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్ పాల్గొని మాట్లాడుతూ ఆశ వర్కర్లకు జిల్లాలో పై అధికారుల వేధింపులు గురిచేస్తూ, అధికంగా పని భారాన్ని పెంచి కనీస వేతనాలు ఎక్కడ అమలు చేయడం లేదన్నారు. వెట్టిచాకిరి చేయించు కుంటున్నారని వారు ఆరోపించారు. గత రెండు సంవత్స రాల జిల్లాలో లెప్రాసి డబ్బులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఐటీయూ సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఆశలతో గ్రామాలల్లో వెట్టిచాకిరి చేయించి జీతాలు ఇవ్వడం చాలా సిగ్గుచేటన్నారు. ఫిక్స్ వేతనం అమలు చేసేయాలన్నారు. వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వీరికి భద్రత కల్పించాలన్నారు.కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి,సీఐటీయూ టౌన్ నాయకులు రాజ్ కుమార్, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాధన, రాష్ట్ర నాయకురాలు సావిత్రి, అమృత, అలివేలు, పద్మ, రాజేశ్వరి,శారద, గౌరీ, ఆశాలు పాల్గొన్నారు.

డ్రై డే ఫ్రైడే ను సమర్ధవంతంగా నిర్వహించాలి : డాక్టర్

నవతెలంగాణ- హన్వాడ

వర్షాకాలం ప్రారంభమైన సందర్భంగా అడిషనల్ డైరెక్టర్ ఎంఅండ్ హెచ్ఓడీఎంవోల ఆదేశానుసారం ప్రతి శుక్రవారం డ్రై డే సమర్థవంతంగా నిర్వహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ ప్రగతి సూచించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీ కార్మికులను అంగన్వాడీ టీచర్లను పంచాయతీ కార్యదర్శులు గ్రామ పెద్దలు పాల్గొనేటట్లు చైతన్య పరచాలని సూచించారు.

ఆపద ప్రబంధన్ పురస్కార్ దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ- మహబూబ్ నగర్

విపత్తు నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వ్యక్తులు, సంస్థలకు నుండి సుభాష్ చంద్రబోస్ ఆపద ప్రబంధన్ పురస్కార్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన జాతీయస్థాయి అవార్డుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వారు వెల్లడించారు. ఈ అవార్డ్ కోసం దరఖాస్తు చేసుకొ దలచిన వారు ఆన్లైన్‌లో https://awards.gov.in వెబ్సైట్ ద్వారా పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 31 లోగా పంపించుకోవాలని ఆయన తెలిపారు.

31 మంది కార్మిక కుటుంబాలకు న్యాయం చేయండి

- కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కార్మికులు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

అవ్రవా ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ సోలార్ కంపెనీ వెల్టూర్ లో పనిచేస్తున్న 31 కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని అవ్రవ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా అడ్వైజర్ కిల్లె గోపాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ జి.రవినాయక్‌ను కలిసి కంపెనీ యజమాన్యం 31 కార్మికులను వేధిస్తున్న విషయాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్టూర్ లో 2017లో కంపెనీ స్థాపించి 34 మంది కార్మికులను పనిలోకి తీసుకున్నదని తెలిపారు. ప్రస్తుతం అందులో పని చేస్తున్న వారిలో ఇద్దరు చనిపోగా ఒక్కరు పని మానుకున్నారని కలెక్టరుకు తెలిపారు. ఇప్పటికీ ఆ కంపెనీపై నాలుగు యజమాన్యాలు మారారని వారు గుర్తు చేశారు. ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులపై వేధింపుల గురి చేస్తూ తొలగించడానికి అనేక కుట్రలు పన్నుతున్నారన్నారు. అందులో 12 మంది కార్మికులను అకస్మాత్తుగా జూన్ 8వ తేదీన తమిళనాడు రాష్ట్రానికి బదిలీ చేశారని వారు గుర్తు చేశారు. ఆ కార్మికులందరూ ఇంత తక్కువ వేతనంతో అంత దూరం వెళ్లి పని చేయలేమని యజమాన్యానికి మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదన్నారు. స్థానిక రాజకీయ పార్టీల నాయకులు ప్రజాప్రతిని కలిసి వీరిని దూర ప్రాంతాలకు బదిలీ చేస్తే వెళ్లలేరు కాబట్టి, తొలగించి వారి స్థానంలో కొత్త వారిని నియమించుకునే కుట్ర జరుగుతుందన్నారు. ప్రస్తుతం అక్కడే ఈ కార్మికులకు పోటీగా టెంపరరీ కార్మికులను తీసుకొని వీరిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ స్పందిస్తూ మీకు నియామక పత్రాలు ఆర్డర్ కాపీలు ఏమన్నా ఉంటే సమర్పించాలని తప్పక న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి ,అవినాష్, రాజేందర్ పాల్గొన్నారు.

హరితహారం 90శాతం లక్ష్యాన్ని సాధించాలి

- కలెక్టర్ జి. రవి నాయక్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని వచ్చే సోమవారం నాటికి 90 శాతం పూర్తిచేయాలని, ముఖ్యంగా సంపదవనాలపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు. ఇందుకుగాను స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, డిఆర్డిఓ, ఇరిగేషన్ అధికారులు ఈ అంశంపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించాలని అన్నారు .శుక్రవారం అయన వివిధ అంశాలపై జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. తెలంగాణకు హరితహారం కింద 40 లక్షల మొక్కలకు గాను ఇప్పటివరకు 35 లక్షలు పూర్తి చేసినట్లు స్థానిక సంస్థల అదనపు ఇంచార్జ్ కలెక్టర్, డీఆర్డీఓ యాదయ్య జిల్లా కలెక్టర్ కు వివరించారు. సంపదవనాలతోపాటు, హరితహారం కింద 90శాతం లక్ష్యాలను సోమవారం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గృహలక్ష్మి పథకం కింద లబ్ధిదారులకు ఇచ్చేందుకు ముందుగానే ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని అన్నారు. దళిత బంధు కార్యక్రమం కింద లబ్దిదారుల వివరాలను సేకరించి సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. గొర్రెల పంపిణీ పథకం కింద పంపిణీ చేసిన గొర్రెల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో కష్టం మిల్లింగ్ రైసు తక్కువగా ఉన్నందున ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని,అన్ని రైస్ మిల్లులు సీఎంఆర్ ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు ను ఆదేశించారు. ఎరువులు, విత్తనాలపై వ్యవసాయ అధికారులు దృష్టి కేంద్రీకరించాల్సిందిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. హరితహారం తో పాటు, వర్షాలు వచ్చి తగ్గినందున గ్రామాల్లో పారిశుభ్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సిందిగా జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, డి ఆర్ డి ఓ యాదయ్య, సంబంధిత శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించి పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ కు వివరించారు.

తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటిది

మిడ్జిల్ : అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టిస్తే బిడ్డకు అమృతం లాగా ఉంటుందని తల్లి పాలు తాగడం ద్వారా పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ మోహర్నిష్ బేగం అన్నారు. తల్లిపాల వారోత్సవాలు భాగంగా మండలంలోని చిల్వేర్, వాడియాల గ్రామాలలో నిర్వహించారు. తల్లిపాలు బిడ్డలకు శ్రేష్టమని తల్లిపాలపై వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో వాడియాల సర్పంచ్ మంగమ్మ శ్రీనివాసులు,అంగన్వాడీ సూపర్వైజర్ సావిత్రి, అంగన్వాడి టీచర్లు మైముద, పంచాయతీ కార్యదర్శులు ప్రశాంత్ కుమార్, మధు కుమార్, ఆశ వర్కర్లు నర్మదా పెద్ద గ్రామాల సంఘం టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

మిడ్జిల్ : మండలంలోని వేముల గ్రామానికి చెందిన రవి అనారోగ్యానికి గురై మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిరుద్ రెడ్డి ,తోటి విద్యార్థులు 10వేల రూపాయలు మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు పదవ తరగతి తోటి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పరిశీలన

మహమ్మదాబాద్: పాఠశాల ప్రహరీ గోడ కట్టేందుకు మన ఊరు మనబడి కింద నిధులు మంజూరు చేసిన ప్రహరీ గోడ నిర్మాణం ఎందుకు చేపట్టడం లేదని డిఈవో రవీందర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గాదిర్యాల్ లో ప్రాథమిక ఉన్నత పాఠశాలను పరిశీలించారు. పాఠశాలో మన ఊరు మనబడి కింద మంజూరు పనులను ఏ విధంగా ఉన్నాయని ప్రధానోపాధ్యాయురాలని, సర్పంచ్ అడిగి తెలుసుకున్నారు. ప్రహరీ గోడకు సంబంధించి నిధులు మంజూరు అయి సంవత్సరం కావస్తున్న ఇప్పటివరకు ప్రహరీ గోడ నిర్మాణం ఎందుకు చేపట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మన ఊరు మనబడి నిధులు అయినా పనులు చేపట్టకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం గా ఉన్నట్లు గ్రామస్తుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై సర్పంచ్ మాట్లాడుతూ. గ్రామంలో దేవాలయానికి వెళ్లే దారి వదిలిపెట్టి రెండు మూడు రోజులు నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రూపేందర్ రెడ్డి, సర్పంచ్ పెరికిటి వెంకట్రాంరెడ్డి తదితరులు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

పాలకులను ప్రజాక్షేత్రంలో నిలబెడుతాం

2018లో ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిన పాలకులను ప్రజాక్షేత్రంలో నిలబెడుతాం. గ్రామీణ ప్రాంతాలలో బీఆర్ఎస్ నాయకులపై ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. కాంగ్రెస్ తప్ప ఈ రాష్ట్రంలో ఏ ఒక్క ప్రాజెక్టు నిర్మించి ఎకరా పొలానికైయినా...సాగు నీరుఇవ్వలేదు.ఎవరు అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టులు, పక్కా ఇళ్ల నిర్మాణం జరిగిందో చర్చించడానికి సిద్ధమేనా అని మహబూబ్‌నగర్ డీసీసీ అధ్యక్షులు జి.మధుసుధన్‌రెడ్డి అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామంలో ఓట్లు మేము అడగం...డబల్ బెడ్ రూములు నిర్మించని గ్రామంలో మీరు ఓట్లు అడగకుండా ఉండటానికి సిద్ధమేనా అంటూ సవాల్ విసిరారు.

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

- పెరిగిన అధికార బీఆర్ఎస్ నాయకుల ఆగడాలు
- ప్రజల సమస్యల పరిష్కరం కోసం కృషి
- చిత్తశుద్ధి ఉంటే ప్రాజెక్టుల నిర్మాణంపై చర్చకు సిద్ధమేనా ?
- బీఆర్ఎస్ నాయకులకు సవాల్ విసిరిన డీసీసీ అధ్యక్షులు జీఎంఆర్



నవ : మీ రాజకీయ వ్యూహం ఏమిటి ?

జీఎంఆర్ : అనేక పోరాటాలు ప్రాణ త్యాగాల ద్వారా ఈ దేశానికి స్వతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్. ఇందిర, రాజీవ్‌గాంధీ రక్తం చిందించి దేశాన్ని శాంతియుత బాటలో నడిపించారు. విలువలు కల్గిన పార్టీ మాది. తెలంగాణలో యువత ప్రత్యేక రాష్ట్రం కోసం చేసే పోరాటాలు, ప్రాణ త్యాగాలు చూసి చలించిన సోనియా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది. వీరి త్యాగాల మీద నిర్మించబడ్డ కాంగ్రెస్ తెలంగాణలో ఈసారి అధికారం చేపట్టడం ఖాయం. ముఖ్యంగా బీఆర్ఎస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు వైఫల్యాలే ప్రధాన ఎజెండాగా ముందుకు కదులుతాం.

నవ : అధికారంలో బీఆర్ఎస్, బీజేపీ అనుసరిస్తున్న విధానాల పట్ల మీ స్పందన ?

జీఎంఆర్ : కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్‌లు రెండు బొమ్మ బోరుసు లాంటివి. వీరు ఏనాడు విధానాల పట్ల వ్యతిరేకంగా లేరు. ముఖ్యంగా కేంద్రం తీసుకున్న నిర్ణయాలను రాష్ట్రం ఏనాడు వ్యతిరేకించలేదు. నెల రోజులుగా మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండ విషయంలో సిఎం కేసీఆర్ నోరు మేదపడం లేదు. గతంలోనూ.. రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చిన సందర్భంగా మొదట అనుకూల వైఖరి తీసుకొని తర్వాత వ్యతిరేకించారు. 370 ఆర్టికల్, పౌరసత్వ బిల్లు తధితర వాటి పట్ల ఆయన వైఖరి మనకు తెలిసిన విషయమే. అయనకు ప్రమాదకరమైన అంశం అని తెలిస్తే.. తప్ప ఏనాడు కేంద్రాన్ని వ్యతిరేకించలేదు.

నవ : అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెబుతున్నారు కదా ?

జీఎంఆర్ : నిజమే సంక్షేమ పథకాలు అమలు చేస్తేనే కదా కమీషన్లు వచ్చేది. నాలుగున్నర ఏళ్లుగా రుణమాఫి ఎందుకు అమలు చేయలేదు.ఎన్నికల సమయంలో హడావుడిగా రుణమాఫి రాగం ఎత్తుకున్నాడు. రుణ విముక్తి చేయడం అంటే ఇదేనా.. లక్ష అప్పు ఉంటే ఇప్పుడు రెండు లక్షలు అయ్యింది.కాంగ్రెస్ ఆందోళన ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫిని ప్రకటించింది. అయితే... మిత్తి మాఫిపై సిఎం ఎటువంటి ప్రకటన చేయలేదు. మాఫి చేసినా... తిరిగి రైతు బ్యాంకుల్లో అప్పు మిగిలే ఉంటుంది. రుణవిముక్తి అంటే ఇదేనా.. అందుకే మిత్తితో సహా రుణమాఫికోసం ఆందోళనల చేపడతాం. ఇప్పటికే రైతుబంధుతో పాటు ఉపాధి డబ్బులు సైతం బ్యాంకులు అప్పుల కింద జమ చేసుకుంటున్నారు. ఎవరైనా లోను తీసుకున్నా... పంట రుణంకు జమ చేసుకున్నారు. ఇప్పుడు పంట రుణమాఫి అయితే ఇతర అప్పుల కింద జమ చేసుకోరాదు.

నవ : మిగితా సంక్షేమ పథకాల విషయంలో మీ అభిప్రాయం ఏమిటి ?

జీఎంఆర్ : మొదటి సారి అధికారంలోకి రావడానికి సెంటు భూమి లేని దళితులకు మూడు ఎకరాల సాగు భూమి ఇస్తామని చెప్పారు. అది పూర్తి స్థాయిలో అమలు చేయలేదు. రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఫింఛన్లు, దళిత బంధు ఇలా అనేక పథకాలు వచ్చినా పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదు.

నవ : ఉచిత విద్యుత్, పాలమూరు రంగారెడ్డి పట్ల మీ పార్టీ వ్యతిరేకం అనే విమర్శలు ఉన్నాయి కదా.. ?

జీఎంఆర్ : ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ఆర్ సీఎంగా ఉన్న సమయంలో ఆరోగ్య శ్రీతో పాటు ఉచిత విద్యుత్‌ను తీసుకొచ్చారు. ఈ రెండు పథకాలు తెచ్చిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతోంది. పాలమూరు రంగారెడ్డి లిఫ్టు పేరు మార్చి నిర్మిస్తున్నారు. ఇది ఉమ్మడి రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది.

నవ : దేవరకద్ర ఎమ్మెల్యే పనితీరు ఎలా ఉంది ?

జీఎంఆర్ : దేవరకద్ర ఎమ్మెల్యే పని ఈ ప్రాంత ప్రజలకు తెలియనిదికాదు. ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలు చేయాల్సింది పోయి కర్వేనా రిజర్వాయరులో కాంట్రాక్టు అవతార మెత్తారు.13,14,15 ప్యాకేజీలను సొంతం చేసుకొని పనులు నిర్వహిస్తున్నాడు. చెరువులో ఉన్న మట్టి మైనింగ్, సాండ్, ఇలా అనేక విధాలుగా ఆయన మనుషులు దోపిడికి పాల్పుడుతున్నారు. 6000 ఎల్ఎ బీనామీ పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారు. వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిని తన బీనామీలు కాబ్జాలకు పాల్పడుతున్నారు. కర్వేనా ప్రాజెక్టు ద్వారా భూములు కోల్పోయిన వారికి పరిహారం అందలేదు. ఒక ఎకరాకయినా... సాగు నీరు అందడం లేదు. బాదితులకు ఇంటికో ఉద్యోగం, భూమికి భూమి ఇల్లుకు ఇల్లు ఇస్తామన్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క హామీ అమలు కాలేదు. నిబంధనలకు విరుద్ధంగా ఒకే యూనిట్ కింద 179 కోట్లతో 13 చెక్‌డ్యాంలు తన అనుచరవర్గంతో పనులు చేయించారు. ప్రతి పనికి కమీషన్ తీసుకొని పనులు ఇస్తారన్న పేరుంది. మూసాపేట మండలం అచ్చాయిపల్లి గ్రామంలో ఫామ్‌హౌజ్ గౌరిదేవిపల్లిలో 50 ఎకరాలు, జూబ్లీహిల్స్‌లో పెద్ద బంగ్లా, అనంతపూర్‌లో 250 ఎకరాల భూమిని ఖరీదు చేసినట్లు తెలుస్తోంది. 2014లో సొంత ఇల్లు లేని ఎమ్మెల్యేకు ఇన్ని ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు.

నవ : మీ కుటుంభ నేపథ్యం విద్యాభ్యాసం ,అభిరుచులు గురించి చెప్పండి ?

జీఎంఆర్ : మానాన్న కృష్టారెడ్డి, అమ్మ పద్మ, ఒక బ్రదర్ అతను ఇంజనీరు. మాది సీసీ కుంట మండలం దమగ్నాపూర్. మాసొంత ఊరిలో ఐదు వరకు చదివాను. 10 వరకు వడ్డెమాన్‌లో ఇంటర్ మహబూబ్‌నగర్, ఎల్ఎల్‌బి హైదరాబాద్‌లో చదివాను. మాది వ్యవసాయ కుటుంభం. మానాన్న వ్యవసాయం చేసేవారు. ఆయన సర్పంచుగా కూడా పనిచేశారు. నాకు ఇష్టమైన నాయకుడు రాజీవ్‌గాంధీ, భగవద్గీత అధికంగా చదువుతాను. పాత పాటలు అంటే ఇష్టపడుతాను. క్రికెట్ ఆడేవాన్ని. ఆకుపచ్చ రంగు అంటే మహాఇష్టం. మా సొంత ఊరంటేనే నాకు ఇష్టం.

నవ : ప్రజలకు మీరు ఇచ్చే సలహాలు, సూచనలు ఏమిటి ?

జీఎంఆర్ : ప్రజలు అత్యంత చైతన్యం కల్గిన వారు. 9 ఏండ్ల కాలంలో బీఆర్ఎస్ వచ్చి ఏమి చేసిందో తెలుసు.స్వతంత్రం తెచ్చి తెలంగాణ తెచ్చిన పార్టీగా కాంగ్రెస్‌ను ఈ జిల్లా ప్రజలు గౌరవిస్తారు. ఆడిన మాట తప్పే బీఆర్ఎస్‌ను పాతర వేయాలి.

కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరికలు



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని 22వ వార్డులో శుక్రవారం అవార్డు ప్రజలు బాలరాజ్ నాయుడు ఆధ్వర్యంలో 20 మంది చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చేపట్టినటువంటి అభివృద్ధి పనులను చూసి ఆకర్షితుల మయ్యామన్నారు. ఇకనుంచి కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేస్తామని తెలిపారు గాంధీ, కృష్ణ ముదిరాజ్ ,వెంకటేష్ నాయుడు, మహేష్ ముదిరాజ్ ,వాజిద్, అలీ ఖాన్ ,సమీ ముజాత్, భాసిద్ బాలపేరు, వడ్డేమాన్యం, వడ్డె నరసింహ, కొల్లాపూర్ కృష్ణ ,యూనిస్ అలివేల, వడ్డే చిన్నమ్మ ,కాంతమ్మ వెంకటమ్మ ,దశరథం అన్నారు

మొన్న ఎర్రగట్టు మైసమ్మ- నేడు అజ్జకొలు పోశమ్మ

- ఆలయాలల్లో దొంగల హల్ చల్



మదనాపురం : మదనాపురం మండలంలో దినదినం దొంగతనాలు తీవ్రమవుతున్నట్లు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.దొంగలు దేవాలయాలను ప్రత్యేకంగా ఎంచుకొని ఆభరణాలను,హుండీ లోని రూపాయలను ఎత్తుకెళ్తున్నట్లు వాపోతున్నారు. మంగళవారం ఎర్రగట్టు మైసమ్మ దగ్గర జరిగిన దొంగతనమే కాకుండా గురువారం నాడు అజ్జకోలు గ్రామంలోని పోశమ్మ ఆలయంలో చోరికి పాల్పడి అందులోని అమ్మవారి వెండి, బంగారు నగలును ఎత్తుకెళ్ళినట్లు అజ్జకొలు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ ఒక్క వారంలో రెండు ఆలయాల్లో కలకలం రేపడం పట్ల భక్తులతో పాటు కమిటీ సిబ్బంది, గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఇంత జరిగినా దొంగలను వెతికి పట్టుకోవడంలో అధికారులు ఎందుకు విఫలమవుతున్నారోనని ప్రజలు అసంతృప్తితో ఉంటున్నారు.

మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ

- జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ప్రభు కుమార్
- జిల్లావ్యాప్తంగా 37 షాపులకు నోటిఫికేషన్ విడుదల
- ఈనెల 21న వనపర్తి లో లాటరీ ద్వారా ఎంపిక

నవతెలంగాణ - వనపర్తి

2023-25 సంవత్సరానికి వనపర్తి జిల్లాలోని మద్యం దుకాణాలకు టెండరు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని, జిల్లాలో మొత్తం 37 శాపులున్నాయి. 4 షాపులకు 2023-25 సంవత్సరానికి సంబంధించిన లైసెన్స్‌కోసం గెజిట్ నోటిఫికేషన్‌ను శుక్రవారం విడుదల చేసిందని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ప్రభు కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 37 షాపులకు 2023 డిసెంబర్ ఒకటి నుంచి 2025 నవంబర్ 30 వరకు సంవత్సరానికి సంబంధించిన లైసెన్స్‌కోసం గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసిందని పేర్కొన్నారు. ఆగస్టు 4 నుంచి 18వ తేదీ వరకు ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిదినాల రోజుల్లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆగష్టు 18వ తేదీన సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించబడునని ఆ తర్వాత వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవని తెలిపారు. దరఖాస్తులను వనపర్తి జిల్లా ఐ.డి. ఒ.సి. లోని మొదటి అంతస్తు రూమ్ నెంబర్ 111 లో స్వీకరించనున్నట్లు తెలిపారు. ఆగష్టు 20వ తేదీన దరఖాస్తుల పరిశీలన చేసి 21వ తేదీన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని గ్రౌండ్ ఫ్లోర్, రూమ్ నెంబర్ 3 సమావేశ హాల్లో లక్కీ డిప్ ద్వారా షాపులు కేటాయించడం జరుగుతుందన్నారు. ఒక్కో దుకాణానికి దరఖాస్తు ఫీజు రూ.2లక్షలు ఉంటుందన్నారు. రూ.2లక్షల డీడీని డి పి ఈ ఓ వనపర్తి పేరు మీద తీయాలన్నారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన, ఎన్ని షాపులైన తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో 37 మద్యం దుకాణాలకు ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో భాగంగా దుకాణాల కేటాయింపుపై రిజర్వేషన్లను అమలు చేయడం జరుగుతుందన్నారు.

వరద బాధితులకు విరాళాల సేకరణ



నవతెలంగాణ - ఆత్మకూరు

అమరచింత పట్టణంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వరద బాధితులకు విరాళాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు బి వెంకటేష్, రాఘవేంద్ర మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అకాల వర్షాలు కురవడంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొరంచ పల్లి గ్రామం కడెం ప్రాజెక్టు కింద ఉన్న ఈ గ్రామమంతా ప్రజలు దాదాపు 1500 మంది జనాభా గల ప్రాంతం లో పశువులు, ప్రజల ఆస్తులు కోల్పోయరన్నారు. ప్రభుత్వం ఆ గ్రామాన్ని ప్రజలను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాసులు, శేఖర్, అంజి ,చందు, వెంకటేష్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

రేవల్లి : గౌరీ దేవి పల్లి గ్రామంలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు మంత్రి నిరంజన్ రెడ్డికి గ్రామ రైతులు టిఆర్ఎస్ నేతలు పాలాభిషేకం చేశారు. సర్పంచ్ పార్వతమ్మ భర్త తిరుపతయ్య మాట్లాడుతూ " తెలంగాణ రాష్ట్రం మొత్తంలో " రైతన్నలకు రుణమాఫీ లక్ష రూపాయల వరకు గతంలో ప్రకటించిన విధంగా, నేడు రైతుల చిరకాల కోరిక రుణమాఫిని నెరవేర్చిన సీఎం రైతుల పట్ల బాంధవుడు అని, వనపర్తి నియోజకవర్గంలో నిరంజన్ రెడ్డి రైతుల పట్ల రైతుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఏకైక నాయకుడు మంత్రి సింగిరెడ్డి మళ్లీ గెలవాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకుడు నారం రెడ్డి, గ్రామ ప్రెసిడెంట్ రామకృష్ణ, గ్రామ నాయకులు సురేందర్ రెడ్డి, రైతన్నలు మహేష్, నిలవర్ధన్, మాధవ్, రాజు, కృష్ణ, యాదగిరి, పర్వతాలు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

మైనార్టీలపై దాడులు ఆపాలి

ఆత్మకూర్ : అమరచింత పట్టణంలో శుక్రవారం పట్టణ ముస్లిం కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీలపై దాడులను ఆపాలని తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా ముస్లిం పట్టన మైనార్టీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మణిపూర్, హర్యానాలో గత కొన్ని రోజుల నుండి ముస్లింలపై దాడి చేసి మసీదులలో మతోన్మాదులు చోరబడి మజీద్ ఇమామ్ ను చంపడం దారుణమని చెప్పారు. అలాగే వ్యాపారం చేసే ఇద్దరు ముస్లిం వ్యక్తులను కారులోనే లాక్ చేసి సజీవ దహనం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇమామ్ చంపిన వ్యక్తులను ఉరిశిక్ష వేయాలని డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవులపై దాడులు ఆపాలని వారు కోరారు .మైనార్టీలపై దాడి చేసిన వారిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, నబి, సోని, అక్బర్ ,నసీర్ ,భాష ,కరీం, ఫరీద్, అల్తాఫ్, ఖాసీం ,ఖలీల్, ఇమ్రాన్ ,ఇంతియాజ్, శాలిమియా ,రఫీ ,నవీద్, అన్వర్ ,మైనుద్దీన్ ,ఖాజా, బషీర్ ,తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ను కలిసిన సర్పంచ్ లు

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు శుక్రవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ను కలిశామని మండల సర్పంచులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారిని గత రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల నిధుల గురించి చర్చించారు. ఇతర మండలాలలో నిధులను మంజూరు చెల్లించారు. అయితే ఆత్మకూరు మండలంలోనిధులు మంజూరు చేయ లేదన్నారు. ఈ విషయం ప్రస్తావించగా త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చి నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బాలకిస్తా పూర్ సర్పంచ్ తుకారం నాయక్, తిప్పడం పల్లి సర్పంచ్ కృష్ణయ్య కతేపల్లి సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి ,తూంపల్లి సర్పంచ్ లక్ష్మికాంత్ రెడ్డి, జూరాల సర్పంచ్ మహమూద్, రేచింతల సర్పంచ్ సరోజ రాఘవేందర్ ,తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి బీఆర్ఎస్ అండ

మదనాపురం : తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆ పార్టీ మండల ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి అన్నారు. మదనాపురం మండలంలోని అజ్జకొలు గ్రామంలో శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్,దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి చిత్రపటాలకు రైతుల అధ్వర్యంలో పాలాభిషేకాలు నిర్వహించి మాట్లాడారు. రైతుల సంక్షేమానికి కేసీఆర్ అనేక పథకాలు చేపట్టి అమలు పరుస్తున్నారని వెల్లడించారు. రైతు బంధు,రైతు భీమా,పెట్టుబడి,రుణమాఫీ వంటి వాటిని నెరవేర్చి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ వాకిటి బ్రహ్మమ్మ సత్యం,ఎంపిటిసి కావలి రాములు,గ్రామ పార్టీ అధ్యక్షులు శాంతమూర్తి,రైతు కోఆర్డినేటర్ రాములు గౌడ్, నాయకులు బోయిని శ్రీను, కరగడ్డ మల్లేష్, చింతకాయల శ్రీను,ఎద్దుల లక్ష్మన్న,బోయిని రాజు, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలను డిప్యూటీ సీఈఓ తనిఖీ

నవతెలంగాణ - రేవల్లి

మండలం కేంద్రంలో శుక్రవారం (డిప్యూటీ సీఈఓ) రామేశ్వర్ రెడ్డి కస్తూర్బా గాంధీ బాలికల వసతిగృహం మరియు ఎస్సీ బాలుర వసతి గృహాలను సందర్శించారు.హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు ఏ రకమైన వసతులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. కస్తూర్బా హాస్టల్ లో బాలికలకు పెడుతున్న భోజనాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, ఎంపీఓ భవాని, పంచాయతీ కార్యదర్శి కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వంటావార్పుతో జీపీ కార్మికుల నిరసన





నవతెలంగాణ వనపర్తి

తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారానికి 30వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు గత 30 రోజుల నుంచి సమ్మె వంటా వార్పుతో తమ నిరసన వ్యక్తం చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని ఆగస్టు 6 నుండి దశల వారిగా కార్యక్రమాలకు జె ఏ సి పిలుపునిచ్చిందని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు తెలిపారు . ఈ సదర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ %౮% వర్కర్స్ యూనియన్ (సిఐ టి యు అనుబంధం) నూతన వనపర్తి మండల కమిటీ అధ్యక్షులు గా హన్మంతు నాయక్ , ప్రధాన కార్యదర్శి గా చంద్రయ్య , కోశాధికారి గా శ్రీనివాసులు , ఉపాధ్యక్షులు గా రామ్ చంద్రయ్య , మిద్దె రాములు, తిరుపతయ్య , సహాయ కార్యదర్శి స్వామి , సతీష్ , తదితరులు 18 మంది నీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ,మద్దిలేటి, ..గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ మండల నాయకులు హన్మంతు,పరశురాములు, శ్రీనివాసులు, బాలకృష్ణ ,స్వామి, నర్సమ్మ ,రాములు హనుమమ్మ పాల్గొన్నారు.

కొత్తకోట: గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వేతనాలకు ప్రభుత్వమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీల ద్వారా వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తకోట మండల కేంద్రంలో చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందిచే ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్సీలో నిర్ణయించిన మినిమం బేసిక్ 19000 వేతనంగా చెల్లించాలని ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15600 పంపు ఆపరేటర్లకు ఎలక్ట్రిషన్లకు డ్రైవర్లకు కారోబార్ బిల్ కలెక్టర్లకు 19500 నిర్ణయించాలని కోరారు. అదేవిధంగా కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించి, జీవో నెంబర్ 51 సవరించాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. 2011 జనాభా ప్రకారం కాకుండా అవసర ప్రతిపాదికన కార్మికుని తీసుకోవాలి ప్రస్తుతం పనిచేస్తున్న వారందరికీ వేతనాలు పెంచి పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా గ్రాడ్యుటీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ప్రమాదంలో మరణించిన కార్మికునికి దహన సంస్కారాలకు 30000 రూపాయలు ఆర్థిక సాయం అందించాలన్నారు. ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేసి ట్రాక్టర్ డ్రైవర్లకు పంచాయతీల ద్వారానే డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరశురాం, మధు, శ్రీనివాసులు, వెంకటయ్య, లక్ష్మి, రమేష్, రాములు, ఖాదర్, పోషన్న పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్ పర్సన్ పరిశీలన

నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పురపాలక పరిధిలోని పలు అభివృద్ధి పనులను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ ఎద్దుల కరుణ శ్రీసాయి అధికారులతో కలిసి పరిశీలించారు. 6వ,7వ వార్డ్ లకు సంబంధించినటువంటి స్మశానానికి వెళ్లే రోడ్డు పనులను పరిశీలించిన అనంతరం పట్టణ పరిధిలోని 8వ వార్డులోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆల్బెండజోల్ నులి పురుగు నివారణ మాత్రలను వేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ



వాతావరణ మార్పు వల్ల ప్రబల అనేక రోగాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చుట్టూ ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా చూసుకోవాలని కోరారు. అలాగే పెబ్బేరు మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మితవుతున్న రోడ్డు పనులను మరియు ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర నూతనంగా నిర్మిస్తున్నటువంటి కాంప్లెక్స్ మార్కింగ్ పనులకు శ్రీనివాస్ మరియు రమేష్ నాయుడు కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్- చైర్మన్ కర్ర స్వామి,మున్సిపల్ కమిషనర్ అదిశేషు,8వ వార్డు కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి పాఠశాల ఉపాధ్యాయ బృందం,డా"రాకేష్, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

వడ్డీతో సహా రుణమాఫీ చేయాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - వనపర్తి

రాష్ట్ర రైతాంగానికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు రైతులందరికీ వడ్డీతో సహా లక్ష రూపాయలు రుణమాఫీ ఒకేసారి చేయాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు గతంలో 25 వేలు ఒకసారి, 50,000 వరకు ఒకసారి రుణమాఫీ చేయడం ద్వారా రైతులకు నష్టం కలిగిందన్నారు. మిగిలిన 50 వేల రూపాయలకు సంవత్సరాల తరబడి బ్యాంకుల్లో అప్పును చూపడం ద్వారా వడ్డీ పెరిగి మళ్లీ లక్ష రూపాయలకు చేరిందని, ఇప్పటికైనా వడ్డీతో సహా లక్ష రూపాయలు ఒకేసారి చెల్లించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఐదు లక్షలకు పైగా రైతులు వ్యవసాయాన్ని నమ్ముకుని పని చేస్తున్నారన్నారు. వనపర్తి జిల్లాలో దాదాపు లక్ష మందికి పైగా రైతులు ఉన్నారని తెలిపారు. రైతులందరికీ వడ్డీతో సహా రుణమాఫీ చేయడంతో పాటు రైతులకు బ్యాంకుల ద్వారా కొత్త రుణాలు ఇప్పించాలని కోరారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలను మంజూరు చేయించాలని కోరారు. ధరణి పోర్టల్ ద్వారా చాలామంది రైతులకు నూతన పాసుపుస్తకాలు రావడం లేదని తెలిపారు. ఫలితంగా బ్యాంకుల ద్వారా అప్పులు దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ధరణి పోర్టల్ లో లోపాలను సరి చేసేందుకు జిల్లా కలెక్టర్లతో పాటు ఆర్డీవోలు, తహసీల్దారులకు సరిదిద్దే హక్కులు కల్పించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్ర రైతాంగానికి ప్రభుత్వం మేలు చేయాలంటే ఒకేసారి వడ్డీతో సహా రుణాలు మాఫీ చేసి, పెట్టుబడి కోసం కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు.

బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ అండ

కొత్తకోట : వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని మహబూబ్ నగర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిన ఇండ్లను పరిశీలించి, బాధి.తులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు కోల్పోయిన వారికి అధైర్య పడవద్దని అభయమిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 5 లక్షలు రూపాయలు ఇచ్చి ఇల్లు నిర్మించే బాధ్యత తీసుకుంటామని బాధితులకు భరోసా ఇస్తుందని అన్నారు.కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల వద్ద పూలు చల్లి ప్రచారం చేసుకోవడం కాదు, భారీ వర్షాలకు ఇండ్లు నేల కూలి కష్టాల సుడిగుండంలో చిక్కుకున్న పేద ప్రజలను ప్రభుత్వపరంగా ఆదుకునే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యేకు హితువు పలికిన పలికారు.కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో నేడు విస్తృతంగా పర్యటించి ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు



నేలకూలిన ఇండ్లను పరిశీలించి, బాధితులను పరామర్శించి, ఓదార్చి, తక్షణ సహాయంగా తన వంతు ఆర్థిక సహాయం అందజేసి, పలువురి ఇండ్ల పైకప్పులకు టార్పాలిన్ కవర్లు అందజేసి అండగా ఉంటామని భరోసానిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ బతుకులు మారుతాయన్న ఆశతో ప్రజానీకం గత తొమ్మిదేళ్ల కాలం నుండి ఎదురు చూసిన వారి బతుకులు మార్పు రాలేదని, కెసిఆర్ ప్రభుత్వంలో మరింత దీనంగా తయారయ్యాయన్ని పేర్కొన్నారు. ముఖ్యంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఆశ చూపి, పేద ప్రజలతో ఓట్లు వేయించుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యంగా ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్ రెడ్డి కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా నిర్మించకపోవడం సిగ్గుచేటు అన్నారు. బిఆర్ఎస్ రాక్షస పాలనకు ప్రజలు ముగింపు పలక బోతున్నారని తెలిపారు. కొత్త సంవత్సరంలో, కొత్త ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతుందని పేదల ఇండ్ల నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించి పేదల ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. కొత్తకోట మున్సిపాలిటీకి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జియంఆర్ పేర్కొన్నారు. కొత్తకోట మున్సిపాలిటీలో డివైడర్ నిర్మించడం తప్ప మున్సిపాలిటీకి బిఆర్ఎస్ చేసింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట మునిసిపాలిటీ మండల ముఖ్య నాయకులు, మాజీ చెరుకు సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, గొల్లబాబు,పి ప్రశాంత్, మేస్త్రి శ్రీనివాసులు, బోయెజ్, పి కృష్ణారెడ్డి, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, సలీం ఖాన్, సురేందర్ రెడ్డి, బీచుపల్లి యాదవ్, కొమ్ము క్రాంతి, రాము కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పుతో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

వనపర్తి రూరల్ : ప్రధాని మోడీ ఇంటి పేరుతో వ్యాఖ్యల నేపథ్యంలో సూరత్ కోర్టు విధించి నటువంటి రెండేళ్ల జైలు శిక్ష పై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై భారీ ఊరాట లభించిందని మాజీ ఎమ్మెల్యే చిన్నారెడ్డి జిల్లా కేంద్రంలో కార్యకర్తలతో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. సూరత్ కోర్టు విధించి నటువంటి జైలు శిక్ష పై సుప్రీంకోర్టులో మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది గరిష్ట శిక్ష విధింపులో ట్రయల్ కోర్టు సరైన కారణం చూపించలేదని సుప్రీంకోర్టు అభిప్రాయ పడింద న్నారు. హైకోర్టు ఇచ్చినటువంటి తీర్పును కొట్టివేస్తూ దానిపై స్టే



విధించిందని దీనిద్వారా రాహుల్ గాంధీకి ఎంపీ సభ్యత్వం పునరుద్ధరణకు జరుగుతుందన్నారు. అవిస్వతీర్మానం ద్వారా ప్రధానమంత్రి మోడీపై చర్చ జరుగుతుందన్నారు. ఆ చర్చలో రాహుల్ గాంధీ కి మాట్లాడే అవకాశం వస్తుందని మోడీ చేస్తున్న టువంటి అన్యాయాలను అక్రమాలను మాట్లాడే అవకాశం జరుగుతుందన్నారు. ఈ స్టే రావడం చాలా గొప్ప విషయమని దేశవ్యాప్తంగా ఉండేట టువంటి ప్రతి కాంగ్రెస్ వాది కి ఈ తీర్పు ఒక పెద్ద బలం చేకూర్చిందన్నారు. ఈ కార్యక మంలో బాల రాజు నాయుడు, పట్టణ అధ్యక్షులు చీరల చందర్ మాజీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ ,మత్స్యకారణ సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య ,మున్సిపల్ కౌన్సిలర్ సుమిత్ర, యాదగిరి, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఉపసర్పంచ్ జనార్ధన్, వనపర్తి మండల అధ్యక్షులు వెంకటనారాయణ ,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దివాకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబా, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వెంకటేష్ ,బొంబాయి మన్యం, తదితరులు పాల్గొన్నారు

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కార్మికుల పోరాట ఫలితమే

నవతెలంగాణ వనపర్తి రూరల్

తెలంగాణ ఉద్యమ పోరాట సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆర్టీసీ కార్మికుల సమ్మె అత్యంత కీలకంగా ఉన్నదని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజనగరం రమేష్ మాదిగ అన్నారు. అనంతరం తెలంగాణ ఏర్పడ్డాక కార్మికులు వారి యొక్క డిమాండ్ల కొరకు సమ్మె బాట పట్టారు కాంట్రాక్టు ఉద్యోగులకు వివిధ ప్రభుత్వ రంగ సంస్థల పని చేస్తున్న కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా ఒంటెద్దు పోకడతో కార్మికులను లెక్కచేయకుండా సమ్మె చేస్తున్నటువంటి వారిని ఇబ్బందులకు గురి చేస్తూన్న వారి యొక్క పోరాటాలను అణచివేసిన కెసిఆర్ ప్రయత్నాలను కార్మికులు ప్రజలు ఇప్పటికీ మర్చిపోరని తెలిపారు. కార్మికులకు అండగా ఉండే యూనియన్లను రద్దుచేసి వారి పక్షాన మాట్లాడే గొంతుకలను అణచివేశారని తెలిపారు.పేద ప్రజలేనని న్యాయబద్ధంగా సమ్మె చేస్తున్నటువంటి కార్మికులకు అండగా ఉండి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దీక్ష కేంద్రాలకు వెళ్లి ఆయన సంపూర్ణ మద్దతు ప్రకటించి వారికి అండగా నిలబడ్డారు.సమస్యల పరిష్కారం కోసం సమ్మెలు చేస్తుంటే ప్రభుత్వం ఎవరిని పడితే వారిని కండక్టర్ డ్రైవర్లుగా పెట్టి ఇష్టారితిగా వ్యవహరించారని తెలిపారు. ఆర్టీసీని ప్రైవేటీకరణ విషయంలో యూటర్న్ తీసుకొని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు నిర్ణయం తీసుకున్నారని కొమ్ము చిన్న కేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ రాజనగరం రమేష్ మాదిగ అన్నారు అనంతరం ఈ విజయాన్ని పురస్కరించుకొని డిపో నందు ఆర్టీసీ కార్మికులకు స్వీట్లు తినిపించారు కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు రమేష్ కర్ణాకర్ బిఎస్ నారాయణ వెంకటేష్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

వీపనగండ్ల తహసీల్దారుగా వరలక్ష్మి

నవతెలంగాణ వీపనగండ్ల

వీపనగండ్ల మండల తహసీల్దారుగా వరలక్ష్మి కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. గద్వాల జిల్లా కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న వరలక్ష్మి బదిలీపై వీపనగండ్ల తహసీల్దారిగా రావడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు

వృద్ధురాలి మృతదేహం లభ్యం

ఆత్మకూరు : గత నెల జూలై 31 రోజు ఆత్మకూరు మండల పరిధిలోని మూలమల్ల గ్రామానికి చెందిన తెలుగు శంకరమ్మ (57) కనిపించకుండా పోయినట్లు ఆ గ్రామ కుటుంబ సభ్యులు తెలిపారు. గ్రామస్తులు కాలువ దగ్గర చెప్పులు కాలువలు పడి ఉంటదని తెలియజేయడంతో శంకరమ్మ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గత రెండు రోజులుగా ఆత్మకూరు పోలీసులు మృతదేహం కోసం తీవ్ర ప్రయత్నం చేశారు. జూరాల కాలువ నీటి ప్రవాహాన్ని బందు చేసి కూడా పరిశీలించారు. అయినప్పటికీ గురువారం జూరాల గ్రామ శివారులోనీ డీ 6, కెనాల్ దగ్గర కుళ్ళిపోయిన శవాన్ని జూరాల గ్రామస్తులకు కనిపించడంతో గ్రామస్తులు పోలీసులకు తెలియజేయడంతో పోలీసులు అట్టి మృతదేహం శంకరమ్మ గా గుర్తించారు.ఇట్టి కుటుంబ సభ్యులకు తెలియజేసి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు ఎస్సై నరేందర్ పేర్కొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ వనపర్తి రూరల్

వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వివిధ సబ్జెక్టులలో 4 అతిథి అధ్యాపకుల పోస్టులకు కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేశామని డిఐఈఓ జాకీర్ హుస్సేన్ తెలిపారు పీజీలో 50 శాతం మార్కులతో పాసైనా వారు దరఖాస్తు చేయాలని పదవ తరగతి వరకు ఉర్దూ మీడియం లో చదివి ఉండవలెనని లేదా పదవ తరగతిలో ఉర్దూను మొదటి భాషగా కలిగి ఉండాలని లేదా డిగ్రీలో సెకండ్ లాంగ్వేజ్ ఉర్దూ సబ్జెక్టు కలిగి ఉండవలెనని ఉర్దూ భాషలో బోధించాలని తెలిపారు అర్హులని దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆగస్టు 7వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు డీఐఓ కార్యాలయం రూమ్ నెంబర్ 21 /నందు దరఖాస్తులు సమర్పించాలని ఆయన తెలిపారు

దరఖాస్తులకు గడుపు పొడిగింపు

నవతెలంగాణ- వనపర్తి

ఇంటింటా ఇన్నోవేటర్ కు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకునే గడువును ఆగస్టు 10 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆవిష్కర్తలు ఈ గడువు పొడిగించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేరస్తుల పట్టివేత



నవతెలంగాణ -ఆత్మకూరు

అమరచింత మండల పరిధిలోని మస్తీపురం గ్రామంలో ఈనెల 2 ఆగస్టు 2023 నాడు మస్తీపురం గ్రామంలో ఎరుకలి చిన్న బాలకొండన్న వారి ఇంటిలో దొంగతనం జరిగింది. ఈ దొంగతనం సంబంధించి ఒకరోజులో పోలీసులు నిందితులను పట్టుకుని కేసు ను చేదించారు. ఈ కేసులు నేరస్తులు బొంతల మూర్తి తండ్రి నరసింహ, అరుణ్ కుమార్ తండ్రి శంకర్ ఇద్దరి గ్రామం జడ్చర్ల ,వారిని పట్టుకుని వారి వద్ద నుండి 2,10,000, రెండు లక్షల పదివేల రూపాయలను మరియు మోటార్ సైకిల్ స్వాధీన పరుచుకుని ఇట్టి ఇద్దరు వ్యక్తులను గౌరవ జూనియర్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఆత్మకూరు నందు హాజరుపరచారు. వారికి 14 రోజులు న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు తెలిపారు. కేసులులోమరొక వ్యక్తి పరారీలో ఉన్నట్లు అతి త్వరలో అతన్ని కూడా పట్టుకుట్టుమని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.ఎస్.రత్నం, ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

హామీలు నెరవేరాలంటే కాంగ్రెస్ రావాలి

- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కిరాఘవేంద్ర

నవతెలంగాణ - మదనాపురం

హామీలు నెరవేరాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని దేవరకద్ర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి రాఘవేంద్ర గౌడ్ తెలిపారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి కాటం ప్రదీప్ గౌడ్ సూచన మేరకు మదనాపురం మండలంలోని కొన్నూర్ గ్రామంలో శుక్రవారం హత్‌సే హత్ జోడోలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ చేపట్టే పథకాల తీరుపై వివరించారు. ప్రజలందరు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పి పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని వారు కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర ఫిషర్మన్ మైనారిటీ, కార్యదర్శులు నిర్వెన్ మహేష్, అంజద్ అలీ,నాయకులు రామచంద్రయ్య, సత్యశీల రెడ్డి, నాయిని ప్రవీణ్,శివుడు, రవీందర్ రెడ్డి, కావలి అశోక్,నాయిని రాము,యువజన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఏఎన్ఎంల ముందస్తు అరెస్టులు



నవతెలంగాణ పెబ్బేరు

తెలంగాణ రాష్ట్ర లో ఏఐటియుసి పిలుపు మేరకు రాష్ట్రంలో రెండవ ఏఎన్ఎం అందరిని రెగ్యులర్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జూలై 26 జీవో 2/23 నీ రద్దు చేయాలని నేడు సెకండ్ ఏఎన్ఎంల అసెంబ్లీ ముట్టడిలో భాగంగా హైదరాబాద్ కు వెళ్లకుండా రెండోవ ఏఎన్ఎంలను శుక్రవారం తెల్లవారుజామున ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కరోనా సమయంలో ప్రజలకు ఎంత సేవ చేసామో రాష్ట్ర ప్రభుత్వానికి తెలియదా మొదటి ఏఎన్ఎం లు నెలకు లక్ష రూపాయలు వేతనం తీసుకుంటున్నారు కనీసం అందులో సగం వేతనం ఇవ్వాలంటూ న్యాయబద్ధంగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి పలుమార్లు తెలియజేసిన ఇలాంటి స్పందన లేనందున నేడు అసెంబ్లీ ముట్టడికి బయల్దేరే సమయంలో అక్రమ అరెస్టులు చేశారని ఆరోపించారు. అరెస్టు అయినవారు లావణ్య, శారదా, వెంకట్ నర్సమ్మ, సరోజ, అనురాధ ఉన్నారు.

ఇల్లాలు కనబడటం లేదని ఫిర్యాదు

రెవల్లి : గోపాల్ పేట్ మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన మండల శేఖర్ భార్య శ్రావణి (19) రెండు నెలల క్రితం వివాహం జరిగింది, గురువారం రోజున మధ్యాహ్నం వేళ్లలో తన ఇంట్లో " భర్త అత్త మామలు " లేని సమయం చూసి, శ్రావణి ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయిందని, శేఖర్ భార్య ఆచూకీ దొరకక పోవడంతో గోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా (ఎస్సై) వెంకటేశ్వర్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు.

మదనాపురం తహశీల్దార్ గా అబ్రహం లింకన్



మదనాపురం : మదనాపురం మండల నూతన తహశీల్దార్ గా అబ్రహం లింకన్ శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు.డిప్యూటీ తహశీల్దార్ అశోక్ కుమార్ అధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది తహశీల్దార్ని శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్ర రెడ్డి,ఆర్ఐ భాస్కర్ రెడ్డి, రికార్డ్ అసిస్టెంట్ శాంతమ్మ,సర్వేయర్ సుచరిత, సిబ్బంది రాజేష్, హరీష్,వేమారెడ్డి,నీలిమ, సవరమ్మ,రాములు తదితరులు ఉన్నారు.

ఉచిత ఆయుర్వేద ఆరోగ్య శిబిరం



తెలకపల్లి : వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నివారణకు, సీజన్ వ్యాధుల నిర్మూలణ కోసం మండల ఆయుష్ ఆయుర్వేద ఆరోగ్య శిబిర బృందం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత ఆయుర్వేద ఆరోగ్య శిబిరం విజయవంతమైనట్లు మండల ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ భాను ప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో రోగులకు సాధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫార్మసిస్ట్ కే.స్వాతి, ఎస్ఎన్ఓ దశరథం, ఎంపీహెచ్ ఈఓ పసియుద్దీన్, ఎంపీహెచ్ఎస్ నీరుపాల్, ఏఎన్ఎం అలివేల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీ షర్ట్స్, బూట్లు వితరణ



అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలకు అనుబంధంగా నడుస్తున్న వనవాసి సేవా ప్రకల్ప బాలుర హస్టల్ విద్యార్థులకు ఏకల్ ఆరోగ్య ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, బెంగుళూరు వారు టీ షర్ట్స్, బూట్లు డొనేట్ చేశారని పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మంతటి క్రాంతి కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏకల్ ఆరోగ్య ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, బెంగుళూరు వారు విద్యార్థులకు టీ షర్టులు అలాగే బూట్లు అందించడం గొప్ప విషయమని, సమాజంలో అందరిలాగే ఆదివాసి పిల్లలు కూడా ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శాంతి, సారా, కోట భాస్కర్, వీర బొమ్మ లక్ష్మీ నరసింహ, ఇందిరమ్మ, ఉదయ కుమారి పాల్గొన్నారు.

'మద్యం టెండర్లు రద్దు చేయాలి'



కందనూలు : జిల్లాలో శుక్రవారం నుంచి నిర్వహిస్తున్న మద్యం దుకాణాల టెండర్లను వెంటనే రద్దు చేయాలని ఎన్‌పీఆర్‌డీ వికలాం గుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ శుక్రవారం డిమాండ్ చేశారు. వికలాం గుల చట్టం 2016 ప్రకారం ప్రతి ప్రభుత్వ పథకంలో వికలాంగులకు అవకాశాలు కల్పించా లని స్పష్టంగా ఉందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం మద్యం టెండర్లలో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించలేదన్నారు. ఇది వికలాంగుల చట్టం 2016ను ఉల్లంఘిం చటమేనన్నారు. భారత పార్లమెంట్ ఆమోదించి 2016 చట్టం దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చిందని పేర్కొన్నారు. 2016 వికలాంగుల రక్షణ చట్టం అమలు చేయకపోతే జరిమానా విధిస్తామని ఇటీవల సుప్రీంకోర్టు ప్రభుత్వా లపై ఆగ్రహం వ్యక్తం చేసిందని తెలిపారు.

కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి



బల్మూరు : కాంగ్రెస్‌తోనే గ్రామాలలో పూర్తిస్థాయిలో అభివృద్ధి జరుగుతుందని డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలలో హాత్సే జోడోయాత్ర ఇంటింటికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని రామాజీపల్లి, చెన్నారం, కొండనాగుల, బలమూరు గ్రామాలలో కార్యక్రమం నిర్వహించారు. రైతు డిక్లరేషన్ కరపత్రాలను ఇంటింటికీ పంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే సిలిండర్, నూతన ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, ఇంటిలో ఇద్దరు వృద్ధులకు రూ.4వేల చొప్పున పెన్షన్, చదువుకునే యువతీ యువకులకు స్కూటీ, నిరుద్యోగులకు నెలకు రూ.4వేలు నిరుద్యోగ భృతి, భూమి లేని వారికి ఏడాదికి 12,000 చొప్పున ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు కాశన్న యాదవ్ వెంకటయ్య సుధాకర్ గౌడ్ ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.

ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షునికి సన్మానం



వెల్దండ : నాగర్‌కర్నూలు జిల్లా ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన నూకం వెంకటేష్‌ను వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు జంగయ్య యాదవ్‌లు శుక్రవారం వెల్దండలో శాలువాలు ఘనంగా సత్కరించారు. సంఘం ఆధ్వర్యంలో సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రాజు యాదవ్, రాజశేఖర్, శ్రీనివాస్, మల్లేశ్ యాదవ్ ఉన్నారు.

నిరుపేద కుటుంబం నుంచి శాస్త్రవేత్తగా ఎదిగిన లక్ష్మణ్



అచ్చంపేట : ఎక్కడో లంబాడ గుడిసెలో పుట్టి ఆకాశంలో ఎగిరే క్షిపణి ప్రయోగం చేసే వరకు ఎదగారు. వివరాల ప్రకారం అచ్చంపేట మండలం గుంపన్‌పల్లి గ్రామానికి చెందిన సోమ్లు కుమారుడు రాత్లావత్ లక్ష్మణ్ శాస్త్రవేత్తగా ఎదగడంతో గ్రామ స్తులు వర్షం వ్యక్తం చేశారు. లక్ష్మణ్ ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు గుంపన్‌పల్లి గ్రామంలో విద్యాభ్యాసం పూర్తి చేశాడు. ఆరో తరగతి నుండి 10వ తరగతి వరకు అచ్చంపేట ప్రభుత్వ పాఠశా లలో చదివి పదవ తరగతిలో ఉత్తీర్ణులై అయ్యాడు. అనంతరం ఇంటర్ ప్రభు త్వ జూనియర్ కళాశాలలో అచ్చంపేటలో చేశారు. పై చదువుల కొరకు హైదరాబాదులోని బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్ హైదరాబాద్ నందు మాచిరి వెంకట సుబ్బారావు ఇంజనీరింగ్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. అనంతరం కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ఉత్తీర్ణత సాధించి 2008లో డీఆర్డీఓ నందు సైంటిస్ట్ బీగా జాబ్ పొందారు. అక్కడి నుండి అంచలంచలుగా శాస్త్రవేత్తగా ఎదికారు.

బాలస్వామి సంస్మరణ సభను జయప్రదం చేయండి

అచ్చంపేట : చుండూరు దళిత దృత వీరులను స్మరించు కుంటూ ఆగస్టు 6 ఆదివారం మన్ననూరులో నిర్వహించే నామాలు బాలస్వామి సంస్మరణ సభను జయప్రదం చేయాలని కులనిర్మూలన పోరాట సమితి జిల్లా కన్వీనర్ ముద్దునూరి లక్ష్మీనారాయణ కోరారు. ఈ సంస్మరణ సభకు ముఖ్య వక్తలుగా గడ్డం లక్ష్మణ్, సీఎల్‌సీ రాష్ట్ర అధ్యక్షులు రాచమోని భూషన్, టీపీఎఫ్ రాష్ట్ర కన్వీనర్, కులనిర్మలనా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు జయరాజు, అభినవ్, భూరంలు పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి ప్రజా, కుల, దళిత, విద్యార్థి, ఉపాధ్యాయ, మహిళా, అంబేడ్కర్ యువజన సంఘాల నాయకులు, సభ్యులు వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో కులనిర్మూలనా పోరాట సమితి జిల్లా నాయకులు మంతటి పర్వతాలు, ఎడ్ల సుల్తాన్, సురేష్, అనంత రాములు పాల్గొన్నారు.

7వ వార్డులో పర్యటించిన మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ -కొల్లాపూర్

మున్సిపాలిటి అభివృద్ధికి 5కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు. మున్సిపల్ చైర్మన్ రఘుప్రోలు విజయలక్ష్మి చంద్రశేఖర చారి శుక్రవారం మున్సిపల్ పరిధిలోని 7వ వార్డులో పర్యటించి, నూతన సైడ్ కాలువల నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించి వార్డులో ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సైడ్ కాలువల నిర్మాణ పనులను సాధ్యం అయినంత త్వరగా పూర్తి చేయాలని, నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కొల్లాపూర్ పట్టణ అభివృద్ధి కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. కొల్లాపూర్ మున్సిపాలిటీలో నూతన సీసీ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం కోసం రూ.3 కోట్ల నిధులు, నూతన మున్సిపల్ భవన నిర్మాణం కోసం రూ.2కోట్ల నిధులు మంజూరు అయ్యా యన్నారు. ప్రత్యేక నిధులు మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మం జూరు చేయించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి కొల్లాపూర్ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. చైర్మెన్‌తో పాటు సింగిల్ విండో చైర్మన్ పెబ్బేటి కృష్ణయ్య, కౌన్సిలర్ బరిగెల రాముడు యాదవ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మన్నెం, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



అభ్యంతరాలుంటే ప్రతిపాదనలు సమర్పించాలి : కలెక్టర్



కందనూలు : ఎన్నికల ఓటరు జాబితా, పోలింగ్ స్టేషన్ల మార్పు చేర్పులపై అభ్యంతరాలు ఉంటే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ కోరారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ కే.సీతారామరావుతో కలిసి పొలిటికల్ ప్రతినిధులతో 2వ స్పెషల్ సమ్మరీ రివిజన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఎన్నికలు సమీపంలో ఉన్నందున ఇదే చివరి సమ్మరీ రివిజన్ ఉంటుందని, అక్టోబర్ 1 నాటికి 18ఏళ్ల నిండిన యువత ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునే విధంగా చూడాలని పార్టీ ప్రతినిధులను సూచించారు. అదేవిధంగా డబుల్ ఓటర్లు ఉన్నట్లు లేదా మరణించిన వారి పేర్లు తొలగించాల్సి ఉందని గమనిస్తే ఫారం-7 ద్వారా దరఖాస్తులు బీఎల్ఓలకు ఇవ్వాల్సిందిగా తెలియజేశారు. ఆగస్టు 21న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించటం జరుగుతుందన్నారు. ముసాయిదా జాబితాను పరిశీలించి అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 19లోగా తీసుకోవడం జరుగుతుందన్నారు. వచ్చిన అభ్యంతరాలను సెప్టెంబర్ 28లోగా పరిష్కరించి అక్టోబర్ 1న ఎన్నికల కమిషన్‌కు ఆమోదం కొరకు పంపించి అక్టోబర్ 4న తుది ఓటరు జాబితా విడు దల చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలోని నాగర్‌కర్నూల్ నియోజకవర్గం-81లో 259 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని, అచ్చంపేట-82 నియోజకవర్గంలో 265 పోలింగ్ కేంద్రాలు, కొల్లాపూర్-85వ నియోజకవర్గంలో 268 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. కొల్లాపూర్‌లో కొత్తగా మరో పోలింగ్ స్టేషన్‌కు ప్రతిపాదనలు వచ్చాయని, ఇంకా ఏమైనా మార్పు చేర్పులు లేదా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు అవసరమని భావిస్తే నియోజకవర్గ రిటర్న్ అధికారి ఏర్పాటు చేసే సమావేశంలో ప్రతిపాదనలు పెట్టాలని సూచించారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1300 ఓటర్లు కలిగి ఉంటారని, గత 6 నెలల నుండి కొత్త ఓటర్లు ఎక్కడైనా పెరిగినట్లు గుర్తిస్తే ప్రతిపాదనలు పెట్టాలన్నారు. ప్రస్తుతం 1300 దాటినవి జిల్లాలో 6 పోలింగ్ కేంద్రాలు గుర్తించామన్నారు. అందులో నాగర్‌కర్నూల్‌లో 3, అచ్చంపేటలో 2, కొల్లాపూర్‌లో ఒకటి గుర్తించినట్లు తెలిపారు. 1300కు మించి కొత్తగా మరో 50-60ఓటర్లు నమోదు అయితే అదనముగా పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు ఎన్నికల కమిషన్‌కు ప్రతిపాదనలు పంపించడం జరుగుతుందన్నారు. తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేం దుకు పొలిటికల్ పార్టీలు తమ పోలింగ్ బూత్ ఏజెంట్‌లను నియమించి వారి పేర్లు ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో ఆర్డీవో నాగర్‌కర్నూల్ కే.వెంకట్‌రెడ్డి, అచ్చంపేట ఆర్డీవో గోపిరామ్, కొల్లాపూర్ ఆర్డీవో నాగయ్య, పొలిటికల్ పార్టీ ప్రతినిధులు సీపీఐ నుంచి ఎం.శివశంకర్, వైయస్సార్ నుంచి మొహమ్మద్ హుస్సేన్, లక్ష్మయ్య, తెలుగుదేశం నుంచి బాలకృష్ణ, బా.స.పా నుంచి సి.కళ్యాణ్, కాంగ్రెస్ నుంచి అర్థం రవి, బీఆర్ఎస్ నుంచి ఎన్.వెంకటయ్య బీజేపీ నుంచి చందు పాల్గొన్నారు.

జీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్మానం చేయాలి



బిజినేపల్లి : గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల వేతనాలు పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల రోజుల నుండి సమ్మె చేస్తుంటే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కమిటీల పేరుతో కాలయాపన చేయడం తగదన్నారు. రాష్ట్రంలో 12,769 పంచాయతీల్లో 50వేల కుటుంబాల



భవిష్యత్తుతో చెలగాటమాడటం సరైనది కాదన్నారు. వీఆర్ఏ, ఆర్టీసీ కార్మికులను పర్మినెంట్ చేసినట్లుగా జీపీ కార్మికులను పర్మినెంట్ ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు వర్ధం పర్వతాలు, పొదిలె రామయ్య, కందికొండ గీత, అశోక్‌కుమార్, యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు వెలుగొండ రాములు, మల్లేష్, మైబూస్ స్వామి, దస్తగిరి, శివ, కృష్ణయ్య, రామేశ్వరమ్మ, శంకరమ్మ, చిట్టెమ్మ, సుల్తానమ్మ ఉన్నారు.

బల్మూరు : మండల కేంద్రం బల్మూర్లు గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె 30రోజులుగా కొనసాగుతున్నది. గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా ఉన్నదని పంచాయతీ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులు ఉన్నారు.

వెల్దండ : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించే దిశగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేసేందుకు కృషి చేస్తామని వెల్దండ సింగిల్ విండో వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్ అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రామచంద్రారెడ్డి, రామకృష్ణ, నాయకులు రాజశేఖర్, తిరుమల్ రావు, శేఖర్, నిజమొద్దిన్ ఉన్నారు.

'మద్యం' దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ

- 21న లాటరీ ద్వారా ఎంపిక



కందనూలు : నాగర్‌కర్నూలు జిల్లాలోని మద్యం దుకాణాలకు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి షేక్ ఫయాజుద్దీన్ తెలిపారు. జిల్లాలో మొత్తం 67 షాపులకు 2023-25 సంవత్సరానికి సంబంధించిన లైసెన్స్ కోసం గెజిట్ నోటిఫికేషన్‌ను శుక్రవారం విడుదల చేశామని, మద్యం దుకాణాలకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 67షాపులకు 01.12 2023 నుంచి 30.11.2025 సంవత్సరానికి సంబంధించిన లైసెన్స్ కోసం గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశామని తెలిపారు. శుక్రవారం నుంచి ఈనెల 18 వరకు ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఆయా పనిదినాల రోజుల్లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. చివరి తేదీ 18వ తేదీన సాయంత్రం 6గంటల వరకు దరఖాస్తులను స్వీకరించబడునని ఆయన తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని మొదటి అంతస్తులో జిల్లా మద్య నిషేధం, ఎక్సైజ్ కార్యాలయం రూమ్ నెంబర్ ఎఫ్16, ఎఫ్17 మద్యం దుకాణాల దరఖాస్తులను అందజేయాలని సూచించారు. ఈనెల 20వ తేదీన దరఖాస్తులను పరిశీలించి, 21వ తేదీన సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ కలెక్టరేట్ ప్రజావాణి హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఒక్కో దుకాణానికి దరఖాస్తు ఫీజు రూ.2లక్షలు ఉంటుందన్నారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన, ఎన్ని షాపులైన తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో 67 మద్యం దుకాణాలకు ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో భాగంగా దుకాణాల కేటాయింపుపై రిజర్వేషన్లను అమలు చేస్తామన్నారు. ఎస్టీలకు 4, ఎస్సీలకు 9, గౌడ కులస్తులకు 9 దుకాణాలను రిజర్వేషన్ కల్పించడం చేశామని, మిగతా 45షాపులకు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తుదారులు రూ.2లక్షల డీడీని DPEO naagarakurnool పేరుమీద తీయాలన్నారు. ఈనెల 21న ఉదయం 11గంటలకు కలెక్టర్ ఆధ్వర్యంలో మద్యం దుకాణాల కేటాయింపుపై డ్రా ఉంటుందన్నారు. శుక్రవారం షాప్ నెంబర్ 38పై ఒక దరఖాస్తును స్వీకరించామని ఆయన తెలిపారు.

గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్



తెలకపల్లి : మండల కేంద్రంలోని గురుకుల బాలుర పాఠశాలకు సొంత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారాసింగ్ అన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ సమరభేరి సైకిల్ యాత్ర తెలకపల్లి మండలానికి కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 500మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర వచ్చి 9దేళ్ల గడిచిన గురుకుల పాఠశాలకు సొంత భవనం లేక విద్యార్థులకు అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నార న్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మాటల్లో రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్‌లో, గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని గొప్పలు చెప్పుతూ బంగారు తెలంగాణలో మనం ఉన్నామని గాలి మాటలు చెబుతూ కాలాన్ని వృధా చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. బంగారు తెలంగాణ అంటే కోళ్ల ఫారంలో విద్యను అభ్యసించడమేనా బంగారు తెలంగాణ ఇదేనా ఆయన విమర్శించారు. పాఠశాలలు తెరిచి రెండు నెలలు కావస్తున్నా నేటి కూడా పాఠ్యపుస్తకాలు ఇవ్వనటువంటి పరిస్థితి ఈ బంగారు తెలంగాణలో ఉందని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. తక్షణమే ప్రైవేట్ బిల్డింగ్‌లో కొనసాగుతున్న గురుకుల బాలుర పాఠశాలలకు సొంత భవనం నిర్మించాలన్నారు కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కార్తీక్, రామకృష్ణ, నాగరాజు, సంతోష్, భైరవ, వంశీ, గోవర్ధన్, పవన్, శివ పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ బూటకం..

కందనూలు : ముఖ్యమంత్రి కేసీఆర్ ఒకవైపు రైతు రుణమాఫీని ప్రకటించడంతో పాటు నిబంధనలను విధించడం దారుణమని రైతు రుణమాఫీ బూటకమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ వంశీ కృష్ణ మండిపడ్డారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2018 డిసెంబర్ 11లోపు తీసుకున్న రుణాలకు మాత్రమే రుణ మాఫీ చేస్తామని ప్రకటించడం దారుణమన్నారు. 2014 నుండి ఇప్పటివరకు రైతులకు ఉన్న రుణాలు అన్నిటిని రద్దుచేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వడ్డీతో సహా అన్ని రుణాలను మాఫీ చేయకపోతే 15రోజులలో బ్యాంకుల ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో



నాయకులు హాబీబ్, శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, రోహిణి రెడ్డి, సుమిత్ర, శ్రీను, రాము, పాల్గొన్నారు

ఓపెన్ స్కూల్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి : డీఈఓ



కందనూలు : చదువు మధ్యలో ఆపేసిన విద్యార్థులు ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకునేలా ప్రవేశాలను పెంచాలని డీఈఓ గోవిందరాజులు ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్లను ఆదేశించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ డీఈఓ కార్యాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ కుమార్‌తో కలిసి జిల్లాలోని కో-ఆర్డినేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ఇప్పటివరకు ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్‌లో 95 ప్రవేశాలు, 10వ తరగతిలో 53 ప్రవేశాలు మాత్రమే జరిగాయని, ఇంటర్మీడియట్‌లో 1000మంది, పదో తరగతిలో 800మంది విద్యార్థులు ప్రవేశాలు పొందేలా చూడాలన్నారు. చదువుకు దూరమైన విద్యార్థులను గుర్తించి ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలు పొందేలా ప్రోత్సహించాలన్నారు. ఓపెన్ స్కూల్ ద్వారా జిల్లాలో చాలామంది ఉద్యోగస్తులు తమ ఉద్యోగాలను పదోన్నతులు పొందారన్నారు. ఈ అవకాశాన్ని చదువుకు దూరమైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 2023-24 విద్యా సంవత్సరానికి ఆగష్టు 10 వరకు అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. ఆగస్టు 11 నుంచి 31 వరకు అపరాధ రుసుంతో గడువు ఉందని తెలిపారు. ఓపెన్ టెన్త్‌లో చేరేందుకు 2023 ఆగస్టు 31 వరకు 14ఏళ్ళు, ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశానికి 2023 ఆగస్టు 31 వరకు 15ఏళ్లు నిండి ఉండాలన్నారు. ఫీజు, ధ్రువీకరణపత్రాలతో సమీప ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు. ప్రవేశాలకు మహిళా సంఘాలను కస్తూర్బా బాలికల విద్యాలయాల ప్రత్యేక అధికారుల సహాయ సహకారాలను తీసుకొని ప్రవేశాలను మరింతగా పెంచాలన్నారు. ఓపెన్ స్కూల్ ప్రవేశాల అవగాహన గోడపత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ నాగరాజు, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, ప్రభుత్వ బాలుర కళాశాల ఉపన్యాసకులు నరసింహులు, ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు

సంక్షేమ హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి : కేవీపీఎస్

కొల్లాపూర్ రూరల్ : సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కేవీపీఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తినిరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం కొల్లాపూర్ మండల కేంద్రంలోని బాలుర, బాలికల సంక్షేమ హాస్టళ్లను తెలంగాణ రాష్ట్ర కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మండల కమిటీ సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో ప్రారంభమై రెండు నెలలు అవుతున్న నేటికీ విద్యార్థులకు నోట్ పుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. హాస్టల్ స్థలంలో చెత్తాచెదారం పేరుకుపోవడం పారిశుద్ధ్యన్ని విస్మరించారని హాస్టల్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో విద్యార్థులు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. విద్యార్థులు హాస్టల్‌లో మరుగుదొడ్లు సక్రమంగా లేకపోవడం ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాంన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం స్పందించి సంక్షేమ హాస్టళ్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. లేనిచో హాస్టల్ విద్యార్థులతో కలెక్టరేట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు సంజు, రవి, శివ, శేఖర్ పాల్గొన్నారు.



మైనారిటీ సంఘం మండల అధ్యక్షుడిగా ఎండీ.రషీద్



వెల్దండ : మండల ముస్లిం మైనారిటీ సంఘం మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన ఎండి.రషీద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం వెల్దండ మండల కేంద్రంలోని మసీదులో మండల ముస్లిం సంఘం సమావేశం నిర్వహించి మండల ముస్లిం మైనారిటీ సంఘం అధ్యక్షులతో పాటు ఉపాధ్యక్షులుగా నిజామోద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ తాజోద్దీన్, ప్రధాన కార్యదర్శి అల్లాజి, కార్యదర్శి అలీలోద్దీన్, సలదారులుగా సాధిక్, అలీతో పాటు కార్యవర్గ సభ్యులుగా సద్దాం, గఫూర్ సబ్, సర్దార్, వాజీర్, జిలానీ, యూసఫ్, అజ్జులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధగా మండల యువజన కమిటీని కమిటీ అధ్యక్షునిగా లింగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన జహంగీర్, మన్సూర్, అస్లాం, షకీల్, అఫ్రోజ్, దస్తగిరి, ఇమ్రాన్, అష్రఫ్, ఉమర్, రషీద్, సద్దాంలను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులతో పాటు సభ్యులను కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి పూలమాలవేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రషీద్ మాట్లాడుతూ కులస్తుల సమస్యల పట్ల అప్రమత్తంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

గట్టుతుమ్మెన్‌లో తల్లిపాల వారోత్సవాలు



బల్మూరు : మండల పరిధిలోని గట్టు తుమ్మెన్ అంగన్వాడిలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్ నిర్మల పాల్గొని తల్లిపాల ఆవశ్యకత, ముర్రుపాల అవశ్యకత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నారాయణ, గ్రామ సర్పంచ్ నాగరాజు, హబ్ మెంబర్ వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్స్ యాదగిరి, అమ్మ రాములమ్మ, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

మొక్కలను పరిశీలించిన డీఆర్‌డీఏ పీడీ



కోడేరు : మండల పరిధిలోని బావాయిపల్లి గ్రామ వన సంపదలో ఉన్న నాటిన మొక్కలను శుక్రవారం డీఆర్‌డీఏ పీడీ నర్సింగరావు పరిశీలించారు. ఇక్కడ ఉన్న మండల అధికారులకు మొక్కలపైన శ్రద్ధ వహించి ఏపుగా పెరిగేటట్లు చూడమని ఆదేశించారు. కార్యక్రమంలో కోడేరు మండలం ఈజీఎస్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చెయ్యాలి

తెలకపల్లి : ఇటీవల అకాల వర్షాల కారణంగా గ్రామాలలో ఇల్లు కూలిపో



యిన వారికి వెంటనే ప్రభుత్వం డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని నాగర్‌కర్నూల్ బహుజన సమాజ్ పార్టీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ అన్నారు. శుక్రవారం బీఎస్పీ నాయకులు మండల కేంద్రానికి చేరుకుని మండల ఉప తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను తెలకపల్లి మండలం గోలగుండం గ్రామంలో ప్రత్యేకంగా ఇంటింటికి తిరిగి వారి స్థితిగతులను చూస్తే ఇల్లు కూలిపోయి ఇబ్బందులు పాడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే ఇండ్లు లేనివారికి డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఆర్‌కే.శివశంకర్, ఉపాధ్యక్షులు బీమ్‌పాగ్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి బాలనాగయ్య, సుల్తాన్, బీఎస్పీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్, బాల్‌రాజ్, రామచందర్, రామస్వామి, దశరథం, రాజేష్, గోపాల్ పాల్గొన్నారు.

కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలి..

పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని బీఎస్పీ నాగర్‌కర్నూల్ అసెంబ్లీ ఇంచార్జ్ కొత్తపల్లి కుమార్ అన్నారు. శుక్రవా రం మండలం కేంద్రంలో బీఎస్పీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి బహుజన సమాజ్ పార్టీ గొప్పతనాన్ని తెలియజేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ హైడ్రామా చేస్తూ ప్రజలను మభ్య పెట్టే పనిలో ఉన్నాయని, వాటిని తిప్పి కొట్టి నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఒక బహుజన నాయకునికి అసెంబ్లీకి పంపించేలా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్‌రెడ్డి, మండల అధ్యక్షులు ఆర్‌కే.శివశంకర్, ఉపాధ్యక్షులు భీమ్‌పాగ్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి బాల్ నాగయ్య, సుల్తాన్, బీఎస్పీ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్, బాల్‌రాజ్, రామచందర్, రామస్వామి, గోపాల్ పాల్గొన్నారు.

బీసీ రాజకీయ సమితి సదస్సులు

కందనూలు : నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి సంబంధించి ఐదు మండలాల్లో బీసీ రాజకీయ సమితి చైతన్య సదస్సులు నిర్వహిస్తామని నాగర్‌కర్నూల్ జిల్లా బీసీ పొలిటికల్ జేఏసీ కన్వీనర్ డి.అరవింద్ చారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సామాజిక వర్గానికి జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగబద్ధంగా రావాల్సిన ఫలాలు దక్కించుకోవడానికి, బీసీల వెనుకబాటుతనం గల కారణాలను ఎలక్షన్లు సమీపిస్తున్న తరుణంలో బీసీలను చైతన్య పరుస్తూ ప్రధాన రాజకీయ పార్టీలు ఆయా పార్టీలలో పనిచేస్తున్నటువంటి బీసీ నాయకులందరూ ఏకతాటిపై ఉండి టికెట్లు తీసుకొని చట్టసభల్లోకి వెళ్లే విధంగా టికెట్ల కోసం పోరాటం చేయాలన్నారు. బీసీ రాజకీయ సమితి చైతన్య సదస్సులు వివిధ రాజకీయ పార్టీల్లో పని చేస్తున్నటువంటి బీసీ నాయకులు, బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొని బీసీలను చైతన్యం చేయా లని కోరారు.

అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలి : బీఎంపీ

కందనూలు : జిల్లా కేంద్రంలో బహుజన ముక్తి పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశంలో బీఎంపీ పార్లమెంటు ఇంచార్జ్ గడ్డం విజయ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలను 15రోజులు పొడిగించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను పూర్తిస్థాయిలో చర్చించకుండానే 3రోజుల్లోనే సమావేశాలను ముగించ డంలోనే సీఎం కేసీఆర్ పతనం ప్రారంభమయ్యిందన్నారు. ప్రతిపక్షాలు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేకనే సమావేశాలను హడావిడిగా ముగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీఎంపీ అసెంబ్లీ ఇంచార్జ్ నరేందర్, బహుజన్ క్రాంతి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిరాల వెంకటయ్య, భారత్ ముక్తి మోర్చా జిల్లా ఇంచార్జ్ బండి విజయ్, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి రాత్లావత్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు.

అనువిసరం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నారాయణపేట
గద్వాల
4
శనివారం 5 ఆగస్టు 2023

ఎరువుల కొనుగోలుకు ఆధార్ తప్పనిసరి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష



నారాయణపేటటౌన్ : ఎరువులు కొనుగోలు చేసేందుకు రైతులు తప్పనిసరిగా ఆధార్‌కార్డులు తీసుకురావాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మన గ్రోమోర్ సెంటర్, గణేష్ ట్రేడర్స్ దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్ఎమ్ఎస్ స్టాక్ పొజిషన్ సంబంధించిన ఫిజికల్ స్టాక్ పొజిషన్‌ను ధ్రువీకరించారు. ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్ మిషన్ల ద్వారా మాత్రమే విక్రయించాలని డీలర్లకు సూచించారు. డీలర్లు బ్లాక్ మార్కెటింగ్‌ను ఆశ్రయించరాదని హెచ్చరించారు. అన్ని ఎరువులను గరిష్ట, చిల్లర ధర ప్రకారమే విక్రయించాలని ఆదేశించారు. అవసరాన్ని బట్టి ఎరువులు నిల్వ చేసుకోవాలని సూచించారు. ఎరువులు కొనేందుకు రైతులు తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకురావాలని పేర్కొన్నారు. ఎరువులకు సంబంధించిన పూర్తి వివరాలు బోర్డుపై ప్రదర్శించాలని అన్నారు.కార్యక్రమంలో వ్యవసాయాధికారి జాన్ సుధాకర్ పాల్గొన్నారు.

12 న ఛలో హైదరాబాద్



జోగులాంబ గద్వాల : తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యుటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ జోగులాంబ గద్వాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక కే.ఎల్.ఐ క్యాంప్‌లో సీపీఎస్ యూనియన్ కార్యాలయంలో ఆగస్ట్ 12న సీపీఎస్ రద్దు – పాత పెన్షన్ సాధన కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆగస్ట్ 12న నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన రాష్ట్ర సహ అధ్యక్షులు విష్ణు మాట్లాడుతూ అభి నహితో కబీ నహి అనే నినాదంతో ఆగస్టు 12న రాష్ట్రంలోని సీపీఎస్, ఓపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలతో దాదాపు 3.30లక్షల ఉద్యోగులతో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నాయకులు మాట్లాడుతూ జిల్లా నుంచి అధిక సంఖ్యలో సీపీఎస్ , ఓపీఎస్ అనే తేడా లేకుండా అందరూ ఉద్యోగ, ఉపాధ్యాయులు హైదరాబాద్ సభకు హాజరై ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. నాయకులంతా ఈ అసెంబ్లీ ఎన్నికల లోపు ప్రభుత్వం సీపీఎస్ రద్దు జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వడ్డే నాగ రాజు, జిల్లా గౌరవాధ్యక్షుడు బుచ్చన్న , జిల్లా కోశాధికారి వన్నవాడ రమేష్ కు మార్, జిల్లా క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ నరసింహ, జిల్లా సహ అధ్యక్షులు కర ణం నగేష్, సాతార్ల రఘు, జిల్లా ఉపాధ్యక్షులు పాల్వాయి లక్ష్మినారాయణ, ఎల్లస్వామి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీలు కొండాపురం ప్రతాప్, రాజేష్, జిల్లా ఈసీ మెంబర్ పరుష రాముడు, గద్వాల మండల ఉపాధ్యక్షులు తిమ్మన్న, ధరూర్ మండల బాధ్యులు గజేంద్ర నాథ్ , నిశార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాలి



ధన్వాడ : ఇటీవల కురిసిన వర్షానికి ఇండ్లు కూలిపోయిన బాధిత కుటుంబాలకు తక్షణమే నష్టపరిహారం చెల్లించడంతో పాటు ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని కోరుతూ ఏఐటీయూ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు.

కార్మిక గర్జనకు తరలిన.. ఐఎఫ్‌టీయూ నాయకులు

ధన్వాడ : కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరపార్క్ వద్ద చేపట్టిన కార్మిక గర్జనకు మండలంనుంచి డ్రైవర్, ఆటో యూనియన్ నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గణేష్, నరసింహ , కర్రెప్ప లతో పాటు కార్మికులు అధిక సంఖ్యలో ఉన్నారు.

జెడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్



గట్టు : జెడ్పీ చైర్‌పర్సన్ సరితతిరుపతయ్యను శుక్రవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ జెడ్పీ చైర్ పర్సన్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ గద్వాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతామని జెడ్పీ చైర్‌పర్సన్‌కు సూచించారు. అదేవిధంగా ఎప్పుడు మీకు అండంగా ఉంటామని పేర్కొన్నారు. అనంతరం జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లా డుతూ మనమందరం కష్టపడితేనే గద్వాల గడ్డపై జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గట్టు వాసు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ బాలుర వసతి గృహం తనిఖీ



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలో ఉన్న బీసీ బాలుర కళాశాల వసతి గృహంను బీసీ అభివృద్ధి జిల్లా అధికారి కృష్ణమాచారి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహ పరిసరాలు, మరుగుదొడ్లు, వంట రూంలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు వండిన ఆహారం, స్టోర్ రూంలోని బియ్యాన్ని, సరుకులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి రోజు ఇస్తున్న మెను విషయమై అడిగి తెలుసుకున్నారు. అంటు వ్యాధులు ప్రబలుతున్నందున వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యం, చదువు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

నూతన కార్యాలయం ప్రారంభం



జోగులాంబ గద్వాల : తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవానికి మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. శుక్రవారం హైదరాబాద్ లో తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ కన్స్యూమర్ ఫెడరేషన్ నూతన కార్యాలయం ప్రారం భోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీనివాస్‌గౌడ్ , గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్స్యూమర్ ఫెడరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్పను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడిదారి విధానంతో సంక్షోభం

- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్‌వెస్లీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారి విధానంతో తీవ్ర సంక్షోభంలో చిక్కుకునదని , ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా సోషలిస్టు విధానాల వైపు ప్రజల ఆలోచనలు మల్లుతున్నాయని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. శుక్రవారం స్థానిక సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారీ విధానానికి పెద్దన్నగా చెప్పు కునే అమెరికా సైతం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నదని ఆ దేశంలో నిరుద్యోగం పెరిగి ఉపాధి అవకాశాలు సన్నగిల్లి దివాళా తీసిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సోషలిస్టు దేశాలలో మాత్రం ప్రభుత్వ రంగాలను బలోపేతం చేసి సామాజిక ఆర్థిక, అసమానతలను తగ్గించాయని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో దేశంలో కేంద్రంలోని బీజేపీ సమాజంలోని వివిధ వర్గాల మధ్య కులం, మతం , ప్రాంతం , లింగం జాతుల పేరుతో వైషమ్యాలు సృష్టిస్తున్నదని విమర్శించారు. ఇటీవల మణిపూర్, హర్యానా రాష్ట్రాల్లో జరుగుతున్న ఘర్షణలకు ప్రభుత్వ విధానాలే కారణమని విమర్శించారు. ఈ రెండు రాష్ట్రలలో బీజేపీ అధికారంలో ఉన్నదని, ఇంత పెద్ద సంఖ్యలో సంఘర్షణలు జరుగుతున్న పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ ఉభయ సభల్లో మణిపూర్ అంశంపై చర్చకు ప్రభుత్వం ముందుకు రాకుండా మంద బలంతో ఎటువంటి చర్చ లేకుండా ఎన్నో ప్రజలకు సంబం ధించిన బిల్లులను ఆమోదించడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. దేశంలో దళితులు మైనారిటీ లపై ఆర్థిక, సామాజిక, రాజకీయ దౌర్జన్యలు అధికమయ్యాయని, ప్రజలు సంఘటితంగా పోరాడకపోతే బీజేపీ రాజ్యాంగాన్నే మార్చే ప్రయత్నం చేస్తుం దని విమర్శించారు. రాష్ట్రంలో పేదలు అందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వాలని పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. మతోన్మాద వ్యతిరేక విధానాల ప్రాతిపదికన బీఆర్ఎస్‌కు మద్దతు ఉంటుందని, కానీ ప్రజా సమస్యలను పరిష్కరిం చకపోతే ప్రభుత్వంపై పోరాటాలకు వెనుకాడబోమని హెచ్చ రించారు. రాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులను తక్షణమే చర్చలకు ఆహ్వానించి వారి సమస్యలను పరిష్కరి ంచాలని డిమాండ్ చేశారు. జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు దరఖాస్తులు స్వీకరి ంచిన ఎందుకు లబ్ధిదారులకు పంపిణీ చేయడంలేదని ప్రశ్నించారు. జిల్లాలో అకాలవర్షాల కారణంగా ఇండ్లు కోల్పోయిన వారికి, పంటలు నష్టపో యినవారికి నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట రమణ, జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి, జిల్లా కమిటీ సభ్యులు వీవీ నర్సింహా, రేపల్లె దేవదాసు , జీ. రాజు , పరంజ్యోతి, మద్దిలేటి , ఏ.నర్మదా , ఈదన్నా ,ఉప్పేర్ , నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



న్యాయపరమైన హక్కులపై అవగాహన ఉండాలి

- పీఎల్వీ సత్య సుకన్య



నారాయణపేట టౌన్ : న్యాయపరమైన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పీఎల్వి సత్యసుకన్య అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శిలా గార్డెన్ లో (ఎన్ఏఎల్ఎస్ఏ) లీగల్ సర్వీసెస్ అథారిటీస్ ద్వారా న్యాయ సేవలు విపత్తు బాధితులు పథకం 2010 గురించి జిల్లా న్యాయ సేవ సంస్థ నారాయణపేట ఆదేశాలమేరకు పీఎల్వి సత్య సుకన్య న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహి ంచారు. ప్రజలు న్యాయపరమైన హక్కుల గురించి అవగాహన కలిగి ఉండాలని ఏదైనా వరదలు, వాతవారణ విపత్తులు, ఆరోగ్యము, అంటూ వ్యాధులు, కరవు కాటకాలు, లాంటివి ఏర్పడినప్పుడు ప్రజలు నష్టపరిహారం బీమా, ప్రభుత్వసాయం న్యాయ పరమైన హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని, చైల్డ్ మ్యారేజ్, బాలికల సంరక్షణ, బాధ్యతలపై వివరించారు.కల్తీ మందులు, అక్రమ రవాణా, మద్యానికి బానిసైన వారిని ఏ విధంగా కుటుంబాలను సమాజాన్ని కాపాడుకోవాలి న్యాయ పరమైనటువంటి సలహాలు ఏ విధంగా తీసుకోవాలో వివరించారు. ఏఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజలు శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా జీవనం సాగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్యారా లీగల్ వలంటీర్లు హాజమ్మ, ఆశప్ప, కే.నారాయణ, బాలరాజు, రూపిక, రజిని, శారద, మహిళా సంఘ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సెకండ్ ఎన్ఎంలను అరెస్టు అప్రజాస్వామికం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ వెంకట్రామరెడ్డి



నారాయణపేటటౌన్ : ఏఎన్ఎంలను అరెస్టు చేయడం అప్రజాస్వామికం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ వెంకట్రామరెడ్డి, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు బాల్‌రామ్ అన్నారు. శుక్రవారం తమను రెగ్యులర్ చేయాలని సెకండ్ ఏఎన్ఎంలు చలో హైదరాబాద్ బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌కు బయలు దేరుతున్న తరుణంలో ఏఎన్ఎంలను పోలీసులు అరెస్టు చేయడం దారుణం అన్నారు. చాలీచాలని వేతనంతో గత 20 – 25 సంవత్సరాల గా పనిచేస్తున్న 2వ ఏఎన్ఎంలను వెంటనే పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం 1,520 ఏఎన్ఎం ల పోస్టులు భర్తీ చేసేందుకు వేసిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ నారాయణపేట జిల్లానాయకురాలు సబిత మాట్లాడుతూ హైదరాబాద్ బయలు దేరుతారన్న నెపంతో ఉదయం 6 గంటలకే ఇంటి దగ్గరకు పోలీసులు వచ్చి అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. జిల్లావ్యాప్తంగా 2వ ఏఎన్ఎం లను అరెస్టు చేసి అనంతరం విడు దల చేశారు. ఆరెస్టు అయిన వారిలో ఇందిర,సుజాత తిరుపతమ్మ,శోభ తదితరులు ఉన్నారు.

క్రిష్ణ : మండలంలో పనిచేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏఎన్ఎంలను శుక్రవారం క్రిష్ణ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఏఎన్ఎంలకు కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఏఎన్ఎంలను క్రిష్ణ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏఎన్ఎంలు రామేశ్వరి, వరలక్ష్మిలు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి బాలింతలు, గర్భిణులకు, చిన్నారులకు సేవలు చేస్తున్నా ప్రభుత్వం తమ సమస్యలు పట్టించుకో వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి పనిచేశామని వాపోయారు. ఇప్పటికైన ప్రభుత్వం ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరారు.

జోగినీలకు నిత్యావసర సరుకుల పంపిణీ



నారాయణపేట టౌన్ : ఆపరేషన్ మెర్సీఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని షీలా గార్డెన్‌లో జోగినీలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మొసటి జ్యోతి, బుల్లెట్ రాజు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రా ష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం జోగినీ వ్యవస్థను సమూలంగా నిర్మూలించిందన్నారు.గతంలో జోగినీలుగా మారిన మహిళలకు ప్రభుత్వం నెలనెలా పెన్షన్ అందజేస్తూ వారికి ఆసరాగా నిలిచిందన్నారు. సమాజంలో జోగినీ వ్యవస్థను కూకటి వేళ్లతో నిర్మూలించాలని, ఎక్కడైనా ఈ ఆచారం కొనసా గిస్తుంటే అడ్డుకుని, వెంటనే సంబంధిత అధికా రులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ వ్యవస్థకు మూల కారణం నిరక్షరాస్యతే అని అన్నారు. ప్రతిఒక్కరూ చదువుకోవాలని, మూఢన మ్మకాలు, దురాచారాలకు దూరంగా ఉండాలని కోరారు. జిల్లాలోని నారాయణపేట, మక్తల్ నియోజక వర్గాలకు చెందిన 200 మంది జోగినీలకు ఫౌండేషన్ తరపున నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ ఎంజిల డెవిస్, డిస్టిక్ కో ఆర్డినేటర్ హాజమ్మ, హెల్త్ డిపార్ట్ మెంట్‌శాంసంగ్, కె.నారాయణ, అశమ్మ, సిహెచ్‌డబ్ల్యు టీ సభ్యులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల అందజేత

ఊట్కూర్ : కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఈ విద్యా సంవత్సరంను ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 45రోజుల వెలుగు అభ్యసన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు స్థానిక మండల వనరుల కేంద్రం నుంచి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులుకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ సరస్వతి పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించారు. ప్రధానోపాధ్యాయులు , ఎం లక్ష్మారెడ్డి, బన్నీ ఫజల్ రవి నర్సింగప్ప వెంకటయ్య, సి ఆర్ పి భీమన్న, ఎల్ కృష్ణ నర్సింలు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వర్కర్లపై చర్యలు తీసుకోవాలి..

అలంపూర్ : అల్లంపూర్ ఎస్సీ గర్ల్స్ హాస్టల్‌లో విద్యార్థులతో పనులు చేయిస్తున్న వర్కర్లపై చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు కోరారు. శుక్రవారం మండల కమిటీ ఆధ్వర్యంలో హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై గర్ల్స్ హాస్టల్‌లో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో విద్యార్థులచే బాత్రూంలు, మరుగుదొడ్లు క్లీన్ చేయించడం తదితర పనులు వర్కర్లు చేయిస్తున్నారని అన్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. హాస్టల్లోకి పాములు వస్తున్నాయని, బాత్రూంలో నల్లాలకు వాటర్ సరఫరా లేదని అన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన కాస్మోటిక్ చార్జీలు రెగ్యులర్గా రావడం లేదన్నారు.జిల్లా అధికారులు హాస్టళ్లను సందర్శించకపోవడం, పర్యవేక్షణ చేయకపోవడంతోనే విద్యార్థులు అనేక రకాల సమస్యలతో సతమౌతమవుతున్నారన్నారు. ఎస్సీ సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి అలంపూర్ ఎస్సీ గర్ల్స్ హాస్టల్ ను సందర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఏఎస్ఐ



నారాయణపేటటౌన్ : ప్రజలు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఏఎస్ఐ ఆంజనేయులు సూచించారు. శుక్రవారం మినీ స్టేడియం గ్రౌండ్లో నారాయణపేట పోలీసులు యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మాట్లాడుతూ యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కారాదని గంజాయి, డ్రగ్స్ , మద్యం, ధూమపానం తదితర వాటిని వాడటం వల్ల మానసిక, శారీరక సమస్యలతో పాటు ఆర్థిక సమస్యలు ఏర్పడతాయని అన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల నుంచి మోసపోతే వెంటనే 1930, 100 డయల్ కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కతలప్ప, కానిస్టేబుల్ వెంకట్రాములు, హోంగార్డ్ శ్రీనివాసులు, యువత పాల్గొన్నారు.

జూరాలలో మూడు గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల



- కొనసాగుతున్న వరద, విద్యుత్ ఉత్పత్తి
- ఇన్ ఫ్లో 51,700 క్యూసెక్కులు
- ఔట్ ఫ్లో 50,296 క్యూసెక్కులు,
- పూర్తిస్థాయి నీటిమట్టం 1045 ఫీట్లు
- ప్రస్తుత నీటిమట్టం 1041.273 ఫీట్లు
- పూర్తి నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలు
- ప్రస్తుత నీటి నిల్వ 7.763 టీఎంసీలు

ధరూరు : జోగులంబ గద్వాల జిల్లాలోని ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో శుక్రవారం ఎగువ ప్రాంతం నుంచి జూరాల ప్రాజెక్టుకు వరదనీరు వచ్చి చేరుతుంది. ఈ సందర్భంగా ఎగువ ప్రాంతంలోని ఆల్మట్టి , నారాయణపూర్ నుంచి వరద ప్రవహిస్తున్న తరుణంలో జూరాలకు వరద నీరు పోటెత్తింది. జూరాలకు ఎగువ ప్రాంతం నుంచి 50,000 క్యూసెక్కుల రాగా జూరాలలో 3 గేట్లు ఎత్తి గేట్ల ద్వారా 12 వేల క్యూసెక్కుల నీరును గేట్ల ద్వారా వదులుతున్నట్లు పీజేపీ అధికారులు పేర్కొన్నారు. జూరాల జల విద్యుత్ కేంద్రం ద్వారా ఆరు యూనిట్లలో 36వేల క్యూసెక్కుల నీటిని జల విద్యుత్ కేంద్రం ద్వారా వదులుతున్నట్లు తెలిపారు. నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 1500 బీమా లెఫ్ట్ 1 650 బీమా లెఫ్ట్ టు 750 ప్యానల్ కాలువకు 700 క్యూసెక్కుల కోయిల్ సాగర్ 315 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఈ సందర్భంగా జూరాల జలాశయం నుంచి శ్రీశైలం డ్యామ్ కు దిగువ ప్రాంతానికి ఒక్క 50 వేల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతానికి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. ఎగువ, దిగువ, జూరాల నుంచి 6 యూనిట్స్‌తో విద్యుత్ ఉత్పత్తి, ఎత్తి పోతల పథకాలకు నీటి విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

జూరాల కుడి కాలువకు నీటి విడుదల

ధరూరు : మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు దగ్గర శుక్రవారం నాడుపల్లి గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో అధికారుల మధ్య నీటి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో వరదనీరు వచ్చి చేరడంతో రైతులు వరి పైర్లు వేసుకోవడానికి చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ధన్వాడ : రైతు రుణమాఫీ చేయడంతో మండలంలోని మంత్రోన్‌పల్లిలో శుక్రవారం రైతులు సీఎం కేసీఆర్ , ఎమ్మెల్యే ఎస్. రాజేం దర్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామ ంలోని పాఠశాలలో వంటగది నిర్మాణానికి రూ. 4 లక్షల అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ వెంక టస్వామి, యూత్ మండల ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహులు, అధ్యక్షుడు ఆంజనేయులు, వార్డ్ మెంబర్ ఆంజనేయులు, నారాయణ తిమ్మయ్య, అనంతయ్య , రమేష్ , అంజి , హన్మంతు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

అయిజ : అయిజ తహసీల్దార్‌గా సాహిదా బేగం శుక్రవారం బాధ్యతలను చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధిలో నడిపిస్తానన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది తో సమావేశమయ్యారు. సిబ్బంది అందరూ తమ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ వెంకట్రావు, ఆర్ ఐ లు, మధు, దుర్గ సింగ్, సర్వేయర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, మరియు సిబ్బంది పాల్గొన్నారు...

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



క్రిష్ణ : పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయించాలని మండల వెటర్నరీ అసిస్టెంట్ లింగన్న రైతులకు సూచించారు. శుక్రవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండ లంలోని కున్సి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వెటర్నరీ అసిస్టెంట్ మాట్లాడుతూ పశువుల యజమానులు, కాపరులు పశువులకు ముందస్తు జాగ్రత్తగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని సూచించారు.

పశువులను కాపాడుకోవాలి

- పశువైద్యాధికారి శిరీష

ఉండవల్లి : పశువులు రోగాల బారిన పడకుండా కాపాడుకోవాలని ఉండవల్లి పశు వైద్యాధికారి శిరీష అన్నారు. శుక్రవారం మండలంలోని వారమునగాల బొంకూరు ఉండవెల్లి సబ్ సెంటర్‌లోని పశువుల్లో రోగనిరోధక శక్తి పెంపొందించేందుకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులు బయట ఉండకుండా షెడ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. అవసరమైతే తప్ప పశువులు బయటకు రాకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా 70 ఆవులకు,74 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఫస్ట్ వైద్యాధికారి మాస్మన్న, గోపాల మిత్రలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.